మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

Navabhoomi daily fallows..

హైదరాబాద్ 06 శుక్రవారం డిసెంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 81




## పోలీసుల అదుపులో హరీశ్,కౌశిక్

- తమ విధులకు ఆటంకం కలిగించారంటూ సీఐ రాఘవేంద్ర ఫిర్యాదు మేరకు కౌశిక్ అరెస్ట్
- పోలీసులను అడ్డుకున్న హరీశ్‌తో పాటు పలువురిని అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలింపు

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై బుధవారం కేసు నమోదు చేసిన పోలీసులు.. గురువారం అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తమ విధులకు ఆటంకం కలిగించారంటూ సీఐ రాఘవేంద్ర ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కౌశిక్





## హరీశ్ రావును అరెస్టు చేయొద్దు

- తెలంగాణ హైకోర్టు ఆదేశాలు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రికి స్వల్ప ఊరట
- చక్రధర్ గౌడ్‌కు నోటీసులు పంపిన హైకోర్టు
- హరీశ్ రావు క్వాష్ పిటిషన్‌పై విచారణ

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో



ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సంబంధించి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి హరీశ్ రావుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో పోలీసులు హరీశ్ రావుపై కేసు నమోదు చేశారు. అయితే, ఈ కేసులో హరీశ్ రావును అరెస్టు చేయొద్దంటూ తెలంగాణ హైకోర్టు గురువారం నాడు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో, కేసు దర్యాప్తులో పోలీసులకు సహకరించాలని హరీశ్ రావుకు సూచించింది. ఈ వ్యవహారానికి సంబంధించి చక్రధర్ గౌడ్ కు నోటీసులు జారీ

## మహా గద్దెనెక్కిన ఫడ్నవీస్

- మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం.. డిప్యూటీ సీఎంలుగా షిండే, పవార్
- ఫడ్నవీస్‌తోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సైతం ప్రమాణం
- అజాద్ స్టేడియంలో సభలో ప్రమాణం చేయించిన గవర్నర్ సీపీ రాధాకృష్ణన్
- ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా,జేపీ నడ్డా,రాజ్‌నాథ్‌సింగ్,నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్,శివరాజ్ సింగ్,రాందాస్ అథవాలే ఏపీ సీఎం చంద్రబాబు, బీహార్ సీఎం నితీశ్,యూపి సీఎం అదిత్యనాథ్ హాజరు

2




ముంబై-నవభూమిబ్యూరో

మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఫడ్నవీస్‌తోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సైతం ప్రమాణం చేశారు. వారితో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేయించారు. ముంబయిలోని ఆజాద్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, శివరాజ్‌సింగ్ చౌహాన్, రాందాస్ అథవాలే, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ సీఎం నితీశ్ కుమార్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు.
అలాగే, వ్యాపారవేత్త ముఖేశ్ అంబానీ, మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్-అంజలి దంపతులు, బాలీవుడ్ నటులు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, రణ్‌బీర్ కపూర్, రణ్‌వీర్‌సింగ్ సహా ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఇటీవలే జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించింది. కూటమిలోని బీజేపీకి 132 సీట్లతో అధిపెద్ద పార్టీగా అవతరించింది.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానిస్తాం

- కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా ఇంటికి వెళ్లి ఆహ్వానిస్తారు
- ప్రభుత్వం అంటే 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదని వ్యాఖ్య
- కేసీఆర్ సభకు వచ్చి పెద్దరికంతో సూచనలివ్వాలని విజ్ఞప్తి

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆహ్వానిస్తామని, మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లి ఆయనను ఆహ్వానిస్తారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని కూడా ఆహ్వానిస్తామన్నారు. ఈ నెల 9న విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు. మనలో తమిళనాడు స్ఫూర్తి లోపించిందని వ్యాఖ్యానించారు.
ప్రభుత్వం అంటే 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాత్రమే కాదని, 119 మంది ఎమ్మెల్యేలు కలిస్తేనే ప్రభుత్వం అవుతుందన్నారు. ప్రతిపక్ష నేత కుర్చీ ఖాళీగా ఉండటం రాష్ట్రానికి మంచిదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని... ఆయన తన చతురతతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని సూచించారు. కేసీఆర్ గారూ... అసెంబ్లీ సమావేశాలకు రండి, సూచనలు ఇవ్వండని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.
మీ పిల్లలు తప్పు చేస్తే సర్ది చెప్పాలికుటుంబ పెద్దగా మీ పిల్లలు (బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి) తప్పు చేస్తే వారికి సర్ది చెప్పాలని సూచించారు. కేసీఆర్ సభకు వచ్చి పెద్దరికాన్ని నిలబెట్టుకోవాలన్నారు. కేసీఆర్ ఇష్టపడ్డా... లేకున్నా ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంచి సంప్రదాయం ఉండేదని, సభలో కొన్ని అంశాలపై చర్చించి ఆ తర్వాత ప్రజల సమస్యలపై ప్రత్యక్షంగా అప్పటి మంత్రులను కలిసి... నిధులు రాబట్టుకునే వాళ్లమని గుర్తు చేసుకున్నారు.
కానీ తెలంగాణ వచ్చాక గత పదేళ్లు అలాంటి అవకాశం లభించలేదన్నారు. కనీసం సీఎం సచివాలయానికి కూడా రాలేదన్నారు. ప్రజలు అన్నీ గమనించి బీఆర్ఎస్‌ను అధికారానికి దూరం చేశారన్నారు. ఇప్పటికైనా వారి ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. మీ పిల్లలిద్దర్నీ మా పైకి ఉసిగొల్పి ఎందుకిలా చేస్తున్నారని ప్రశ్నించారు. తాము ఎవరినో నిందించుకుంటూ కాలం గడపడం లేదని... ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వెళుతున్నామన్నారు.
ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖరరెడ్డి రిప్రజెంటేషన్ ఇచ్చి సమస్యలపై చర్చించే వారని, వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు కూడా అదే తరహాలో ప్రభుత్వానికి సూచనలు చేశారన్నారు. లోపాలను సరిదిద్దుకోవాలని ప్రతిపక్షాలు

## ఇస్రో ఖాతాలో మరో విజయం




- శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం (షార్) నుంచి పీఎస్వీఎల్వీ సీ59 వాహన నౌక ప్రయోగం
- యూరోపియన్ ఉపగ్రహాలు నింగిలోకి ప్రయోగం విజయవంతమైనట్లు ఇస్రో ప్రకటన

2

శ్రీహరికోట-నవభూమిబ్యూరో

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఖాతాలో మరో విజయం చేరింది. గురువారం ఏపీలోని శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం (షార్) నుంచి పీఎస్వీఎల్వీ సీ59 వాహన నౌక మూడు యూరోపియన్ ఉపగ్రహాలను విజయవంతంగా నింగిలోకి మోసుకెళ్లింది. ఈ ప్రయోగం విజయవంతమైనట్లు ఇస్రో ప్రకటించింది. వాస్తవానికి బుధవారం జరగాల్సిన ఈ ప్రయోగం పలు కారణాలతో ఇవాల్టికి వాయిదా పడింది. అయితే గురువారం ప్రయోగం సక్సెస్ కావడంతో శాస్త్రవేత్తల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి. సంపూర్ణ సూర్యగ్రహణాన్ని నియంత్రించేందుకు ఉద్దేశించిన 3 ప్రత్యేక ఉపగ్రహాలను మోసు కుంటూ పీఎస్వీఎల్వీ నౌక ఇవాళ నింగికెగ సింది. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ అప్పగిం చిన ఈ బాధ్యతను ఇస్రో విజయవంతంగా నెరవేర్చింది. ప్రోబా 3గా పేర్కొంటున్న ఓ ప్రత్యేక స్పేస్ క్రాఫ్ట్ ద్వారా ఈ మూడు ఉపగ్రహాలను ప్రయోగించారు. ఇస్రో వాణిజ్య విభాగం న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) ఆధ్వర్యంలో ప్రత్యేక వాణిజ్య మిషన్‌లో భాగంగా ప్రోబా-3 అంతరిక్ష

## జగన్ హయాంలో ఒప్పందాలపైన సర్కార్ అధ్యయనం



- అదానీ - జగన్ ఒప్పందాలపై చంద్రబాబు అనూహ్య నిర్ణయం
- రాజకీయంగా-పాలనా పరంగా ప్రభావం పడుతుందనే కోణంలో ఆలోచన
- అధికారుల నుంచి ఈ అంశంపైన నివేదిక తెప్పించుకున్న చంద్రబాబు
- నివేదిక ఆధారంగా విద్యుత్ ఒప్పందాలపైన ప్రభుత్వం ఫోకస్

2

అమరావతి-నవభూమిబ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు. సంచలనం రేపిన ఆదానీ వ్యవహారంలో ఏపీలో జరిగిన ఒప్పందాల పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే, రాజకీయంగా - పాలనా పరంగా ఎలాంటి ప్రభావం పడుతుందనే కోణంలో ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే అధికారుల నుంచి చంద్రబాబు ఈ అంశం పైన నివేదిక కోరారు. అదే విధంగా కాకినాడ పోర్టు విషయంలోనూ అనూహ్య నిర్ణయం ఉండే అవకాశం కనిపిస్తోంది. నివేదిక ఆధారంగా జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన పెట్టింది. తాజాగా ఆదానీ ముడుపుల వ్యవహారం తెర పైకి రావటంతో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే దాని పైన తర్జన భర్జన పడుతోంది. ఇప్పటికే ఈ ఒప్పందం పైన పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. జగన్ హయాంలో చేసుకున్న ఒప్పందాల పైన ఏం చేయాలో అధ్యయనం చేస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఒకసారి కుదిరిన ఒప్పందాన్ని రద్దు చేస్తే జరిమానా కట్టేలా చర్యలు ఉండాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అయితే, ప్రజల కోణంలో ఆలోచించి నిర్ణయం ఉంటుందని చెప్పారు. "ఫిర్యాదుల పై విచారణ సాధారణ ప్రజల నుంచి పార్టీ కార్యాలయంలో చంద్రబాబు వినతులు స్వీకరించారు. మీడియాతో చంద్రబాబు నిర్వహించిన ఇష్టాగోష్టిలో అనేక అంశాలను వెల్లడించారు. ఉచిత ఇసుక విషయం లో వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఉచిత ఇసుక

## మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- ఇందిర మహిళా శక్తి పథకంతో మహిళలకు ఆర్థిక చేయూత
- రాష్ట్ర వ్యాప్తంగా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతాం
- ఎంజీఎంలో రోగుల సౌకర్యాల కల్పనకు పెద్దపీట
- వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇందిరా
- మహిళా శక్తి కాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

2




హైదరాబాద్-నవభూమిబ్యూరో

మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్య ఉద్దేశంతో ఇందిర మహిళా శక్తి పథకాన్ని ఏర్పాటు చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలంగాణ మంత్రి కొండ సురేఖ పేర్కొన్నారు. ఇందిర మహిళా శక్తి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దుతామన్నారు. ఇందిరా మహిళా శక్తి కాంటీన్ ను ప్రారంభించిన మంత్రి సురేఖ నేడు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కాంటీన్ ను ప్రారంభించిన రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ రాష్ట్రంలో ఏడాది కాలంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ ప్రగతి పథంలో దూసుకుపోతున్నామన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా హైదరాబాద్లో ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో కొన్ని కార్యక్రమాలు చేశామని ఆమె తెలిపారు. 'మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఎంజీఎం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించి ఈ క్యాంటీన్ ద్వారా ఎంజీఎం కి వచ్చే రోగులకు మంచి ఆహారాన్ని అందిస్తారని మంత్రి పేర్కొన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని, వారి పురోగతికి దోహదం చేస్తామని చెప్పారు. మహిళల ఆర్థిక పురోగతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎంజీఎంలో రోగుల సౌకర్యాల కల్పనకు పెద్దపీట ఇక ఎంజిఎం ఆసుపత్రిలో అనధికారి కంగా ఉంటున్న షాపులను తొలగిస్తున్నామని తెలిపిన మంత్రి ఎంజీఎం కి వచ్చే రోగులను దృష్టిలో

## ఏ రైతూ ఇబ్బంది పడకూడదు

- గతంలో మాదిరిగా చేస్తే ఉపేక్షించను
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరిక
- గత ఐదేళ్లు అన్నదాతలు ఎన్ని బాధలు పడ్డారో చూశాం
- అందుకే కొనుగోళ్ల విధానంలో సమూల మార్పులు
- అయినా ఎక్కడైనా సమస్య ఉంటే నేనే వెళ్తా
- 48 గంటల్లోగా మద్దతు ధర జమ చేయాల్సిందే
- బియ్యం స్మగ్లింగ్‌కు అధికారులు, ఉద్యోగులదే బాధ్యత
- ధాన్యం కొనుగోలులో లోపాలపై సీఎం సమీక్ష

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** రాష్ట్రంలో మద్దతు ధరకు ధాన్యం అమ్ముకోవడానికి ఏ ఒక్క రైతూ ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి చందబ్రాబు స్పష్టం చేశారు. ఇంకా గత ప్రభుత్వంలో మాదిరిగానే వ్యవహరిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని అధికారులకు గట్టి హెచ్చరిక చేశారు. ఐదేళ్లలో రైతులు పంటలు అమ్ముకోవ డానికి ఎన్ని ఇబ్బందులు పడ్డారో చూశామని, అందుకే ఈసారి ధాన్యం కొనుగోళ్లలో సమూల మార్పులు తీసుకువచ్చామని

## కాంగ్రెస్‌లో చేరిన ఆత్రం సక్కు

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ సమక్షంలో చేరిక
- అదే బాటలో బీజేపీ మాజీ ఎంపీ సోయం బాపురావు




హైదరాబాద్-నవభూమిబ్యూరో

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బీజేపీ మాజీ ఎంపీ సోయం బాపురావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ -2లో

## ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు సీరియస్!

- పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అంశంలో హైకోర్టు కీలక ఆదేశాలు
- భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థత ఘటనపై నివేదిక కోరిన హైకోర్టు
- ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేసిందన్న ఏపీజీ
- నాణ్యమైన భోజనం కోసం నిధులను 40 శాతం పెంచినట్లు చెప్పిన ఏపీజీ


హైదరాబాద్-నవభూమిబ్యూరో

పాఠశాలలో విద్యార్థులకు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పోషకాహారంతో కూడిన భోజనాన్ని అందించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనల్లో నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. -2లో

## అమరావతికి మరో ప్రతిష్ఠాత్మక సంస్థ

- ఏపీ రాజధాని అమరావతిలో కొలువు తీరనున్న ప్రతిష్ఠాత్మక సంస్థలు
- కేంద్ర ప్రభుత్వ సంస్థలకు స్థలాల కేటాయింపు పూర్తి
- అమరావతికి ప్రతిష్ఠాత్మక బిట్స్ సంస్థ తమ క్యాంపస్ ఏర్పాటు
- 50 ఎకరాల్లో ఏర్పాటు కానున్న అమరావతిలో బిట్స్ క్యాంపస్

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

ఏపీ రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మక సంస్థలు కొలువు తీరుతున్నాయి. ఇప్పటికే పలు విద్యా సంస్థలు సీఆర్డీఏతో చర్చలు చేసాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థలకు స్థలాల కేటాయింపు పూర్తైంది. వచ్చే నెల నుంచి అమరావతిలో మధ్యలో నిలిచిన నిర్మాణాలు పూర్తి చేసే పనులు ప్రారంభం కానున్నాయి. అదే విధంగా అమరావతిలో భూ కేటాయింపుల పైన నిర్ణయాలు జరుగుతున్నాయి. ఈ సమయంలోనే అమరావతికి ప్రతిష్ఠాత్మక బిట్స్ సంస్థ తమ క్యాంపస్



# విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్

**హైదరాబాద్-నవభూమి:** విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ ఎన్.శ్రీధర్‌ను ప్రభుత్వం నియమించింది. ఆయనకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీచేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన కొనసాగుతారని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశంను ప్రభుత్వం టీజీపీఎస్సీ చైర్మన్‌గా నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆయన వాలంటరీ రిటైర్‌మెంట్‌కు ప్రభుత్వం అనుమతించింది. ఈ నేపథ్యంలో వెంకటేశం స్థానంలో ఎన్.శ్రీధర్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది.
శ్రీధర్ 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ఆయన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు క్యాడర్లలో సేవలందించారు. మొదట రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా, ఊట్నూరు ఐటీడీఏ పీఓగా, పోర్ట్స్ డైరెక్టర్‌గా కాకినాడలో పని చేశారు. అనంతరం అనంతపురం, కృష్ణ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో కలెక్టర్‌గా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయంలో స్పెషల్ సెక్రెటరీగా మూడేళ్ల మూడు నెలల పాటు పని చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత నుంచి 2015 జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణలోని సింగరేణి కంపెనీ కాలరీస్ లిమిటెడ్ సీఎండీగా బాధ్యతలు నిర్వర్తించారు. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీధర్ స్థానంలో బలరామ్‌ను సీఎండీగా నియమించిన విషయం తెలిసిందే.



## బన్నీ రాకముందు నార్మల్‌గానే ఉంది... మృతురాలి భర్త కీలక వ్యాఖ్యలు!




**హైదరాబాద్-నవభూమి:** సినిమా హాళ్ల వద్ద "పుష్ప-2" సందడి కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పుష్ప-2 బెనిఫెట్ షో కోసం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్దకు బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందారు. ఈ ఘటనపై తాజాగా మృతురాలి భర్త భాస్కర్ స్పందించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్దకు బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సమయంలో ఆమె భర్త భాస్కర్ స్పందించారు. అసలు రాత్రి సినిమా హాల్ వద్ద ఏమి జరిగింది.. ఎలా జరిగిందనే విషయాలు వెల్లడించారు. జగన్ టార్గెట్ ? ఇందులో భాగంగా... తమ బాబు అల్లు అర్జున్ ఫ్యాన్ అని.. అతడిని అందరూ పుష్పా అని పిలుస్తారని..అందుకోసమే మేము సినిమాకు వచ్చామని.. అయితే, ఇలా తొక్కిసలాటలో తన భార్యను కోల్పోవడం తట్టుకోలేకపోతున్నట్లు తెలిపారు. పోలీసులు సీపీఆర్ చేసినప్పుడు తమ బాబు స్పృహలోకి వచ్చాడని అన్నారు. దీంతో... వెంటనే బాబును ఆస్పత్రికి తరలించారని తెలిపారు. సినిమా హాలు వద్ద తన భార్య, పిల్లలు మొదట లోపలికి వెళ్లారని.. అప్పటికి అభిమానులు మామూలుగానే ఉన్నారని.. ఎప్పుడైతే అల్లూ అర్జున్ వచ్చారో ఒక్కసారిగా క్రౌడ్ పెరిగిపోయిందని.. తొక్కిసలాట జరిగిందని అన్నారు. తమ బాబు పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు చెప్పారని భాస్కర్ వెల్లడించారు. ఈ ఘటనపై వెంటనే అల్లు అర్జున్ స్పందించాలని.. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని భాస్కర్ బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో... సంధ్య థియేటర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అల్లు అర్జున్ ని అరెస్ట్ చేయాలని పిటిషన్:! హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్దకు బుధవారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందిన విషయం తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశం అవుతున్న వేళ.. అల్లు అర్జున్ పై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్.హెచ్.ఆర్.సీ)లో పిటిషన్ వేశారు. ఇందులో భాగంగా... అల్లు అర్జున్ పై కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. జరిగిన దారుణానికి అల్లు అర్జున్, పోలీసులు, నిర్మాతలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమయంలో అల్లు అర్జున్ ని అరెస్ట్ చేయడంతోపాటు మృతురాలి కుటుంబానికి రూ.10 కోట్ల పరిహారం ఇప్పించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై హైకోర్టు కీలక ఆదేశాలు..



**హైదరాబాద్-నవభూమి:** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంపై దాఖలైన పిటీషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వం నిర్దేశిం చిన విధంగా విద్యార్థులకు పోషకాలతో కూడిన భోజనం వడ్డించాలని న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనల్లో నివేదికను సమర్పించాలని సూచించింది. తదుపరి విచారణ 6 వారాలకు వాయిదా వేసింది.భోజనం వికటించిన ఘటనల్లో రెండు కమిటీలు ఏర్పాటు చేసినట్లు ఏఏజీ కోర్టుకు తెలిపారు. బాధ్యులను ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నాణ్యమైన భోజనాన్ని అందించడానికి ఏజెన్సీలకు చెల్లించే డబ్బులను 40శాతం పెంచామని వెల్లడించారు. అయితే, పీఎం పోషణ్ పథకంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలుండాలని పిటిషనర్ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. కమిటీల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. కమిటీలు సరిగ్గా పనిచేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరగా అన్ని కమిటీలు పనిచేస్తున్నాయని ఏఏజీ తెలిపారు.

## కౌలు రైతు సమస్యల పరిష్కారం ఎప్పుడు?



**కవాడిగూడ:-నవభూమి:** కౌలు రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్ష ణమే అమలు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా రైతులతో పాటు కౌలు రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక, కైలురైతు సంఘాల ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు. ఈ ధర్నాలో మహిళా రైతుల హక్కుల జాతీయ వేదిక కన్వీనర్ రుక్మిణి, ప్రొఫెసర్ జి హరగోపాల్, ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె శ్రీనివాస్, వివిధ సంఘాల నేతలు పశ్య పద్మ, టి సాగర్, సామాజిక కార్యకర్త వి రుక్మిణి రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిద జిల్లాల నుంచి వచ్చిన కౌలు రైతులు తమ సమస్యలను జ్యూరీ సభ్యులకు వివరించారు. గతంఓ బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా లేకుండా పోయిందని ప్రొఫెసర్ హరగోపాల్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్నప్పటికీ కౌలు రైతుల సమస్యలను పరిష్కరించకపోవడం సరికాదన్నారు. కౌలు రైతులను గుర్తించడానికి 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ అధీకృత సాగుదారుల చట్టాన్ని అమలు చేయాలని మహిళా కిసాన్ అధికార మంచ్ జాతీయ నాయకులు డాక్టర్ రుక్మిణి రావు అన్నారు. 22 లక్షల మంది కౌలు రైతులు తెలంగాణాలో ఉన్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని, రాహుల్ గాంధీ కూడా కౌలు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని సీనియర్ సంపాదకులు కే శ్రీనివాస్ అన్నారు. ఆరు గ్యారెంటీల్లో కౌలు రైతులను కూడా చేర్చినప్పటికీ వారి సమస్యలను పరిష్కరించకపోవడం తో ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నించాల్సి వస్తుందని అన్నారు.

# వాజేడు ఎస్సై ఆత్మహత్య ఘటన... తెరపైకి ప్రేమించిన యువతి బ్లాక్ మెయిల్!!



**హైదరాబాద్-నవభూమి:** ములుగు జిల్లా ఏటూరు నాగారంలో ఇటీవల ఎన్ కౌంటర్ జరిగిన రాత్రే.. వాజేడు ఎస్సై హరీశ్ ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర చర్చనీయాంశం అయిన సంగతి తెలిసిందే. ఓ రిసార్ట్ లో తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడు! దీంతో... ఈ విషయం డిపార్ట్ మెంట్ లోనూ సంచలనంగా మారింది. ఎస్సై ఆత్మహత్యకు వ్యక్తిగత విషయాలే కారణం అని ఒకరంటే.. అతని ఆత్మహత్యకు ఉన్నతాధికారుల వేధింపులే కారణమని కుటుంబ సభ్యులు ఆరోపించారనే కథనాలు వచ్చాయి. ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది. ఓ యువతితో ఉన్న పరిచయం, ప్రేమ, పెళ్లి ప్రపోజల్.. అనంతరం తెలిసిన ఆమె గతం కీలకంగా మారింది! అవును... ములుగు జిల్లా వాజేడు ఎస్సై హరీశ్ ఆత్మహత్య ఘటనలో కొత్త కోణాలు వెలుగు చూస్తున్నాయి. తమ శాఖకు చెందిన యువ అధికారి సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసులు దర్యాప్తులో అనేక విషయాలు గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఓ యువతిని అదుపులోకి తీసుకున్నట్లు చెబుతున్నారు. సుమారు ఏడు నెలల క్రితం హరీశ్‌కు ఓ యువతి నుంచి ఫోన్ కాల్ వచ్చిందంట. ఈ క్రమంలో ఆ యువతితో హరీశ్ మాటలు కలవడం, సోషల్ మీడియా అకౌంట్స్ షేర్ చేసుకుని వాటిలో ఛాటింగ్ చేసుకునేవరకూ దగ్గరయ్యారంట! ఈ క్రమంలో హైదరాబాద్ లో చదువుకునే ఆమె వీకెండ్స్‌లో వాజేడుకు వచ్చి.. రెండు రోజులు అక్కడే ఉండి వెళ్లేదని అంటున్నారు. ఈ క్రమంలో.. ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారని అంటున్నారు. ఈ క్రమంలో... సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలానికి చెందిన ఆ యువతికి ఊర్లో ముగ్గురు యువకులతో స్నేహం ఉందని.. అందులో ఒకరు పెళ్లికి నిరాకరించడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైందని అంటున్నారు. అయితే... ఈ విషయం తెలుసుకున్న హరీశ్.. ఆమెతో పెళ్లి ప్రతిపాదన తిరస్కరించి, ఇంట్లో చూసిన సంబంధం చేసుకునేందుకు సిద్ధమయ్యాడట. ఈ క్రమంలో ఈ విషయంపై మాట్లాడుకు నేందుకు ఆదివారం (డిసెంబర్ 1) ఓ రిసార్టులో కలిశారని.. అక్కడే ఇద్దరి మధ్యా వాగ్వాదం జరిగిందని.. సెటిల్ మెంట్ చేసుకోవడానికి ఎస్సై ప్రయత్నించగా.. అందుకు ఆమె అంగీకరించలేదని అంటున్నారు. దీనికి తోడు.. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చెబుతానని ఆమె బెదిరించిందని.. దీంతో మనస్థాపం చెందిన హరీశ్ ఆత్మహత్య చేసుకున్నట్లు తేలిందని అంటున్నారు. దీంతో... తమ కుమారుడి మృతికి ఆ యువతే కారణం అంటూ హరీశ్ పేరెంట్స్ ఫిర్యాదు చేయడంతో.. ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారని తెలుస్తోంది.

# హైదరాబాద్‌లో సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్.. గూగుల్ మరో అడుగు



**హైదరాబాద్-నవభూమి:** దేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పేందుకు ఆ సంస్థ సిద్ధమైంది. ఈమేరకు గూగుల్‌తో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకొంది. గూగుల్ ప్రధాన సమాచార అధికారి రాయల్ హన్సెన్ ఆధ్వర్యంలోని బృందం.. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబుతో సీఎం నివాసంలో బుధవారం ఉదయం భేటీ అయి.. ఇక్కడ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపింది. ఈ విషయాన్ని వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి.. అమెరికా బయట అతిపెద్ద కార్యాలయాన్ని కూడా ఇక్కడ ఏర్పాటు చేయడానికి గూగుల్ ముందుకొచ్చిందని చెప్పారు. హైదరాబాద్ ప్రపంచంలోనే మేటి ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టినీ ఆకర్షిస్తోందనడానికి ఈ ఒప్పందమే నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. గూగుల్ సేఫ్టీ సెంటర్ ఏర్పాటు ద్వారా వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఇక.. డిజిటల్ నైపుణ్యాల అభివృద్ధిలో తెలంగాణ ముందంజలో ఉందని గూగుల్ ఉన్నతాధికారి రాయల్ హన్సెన్ అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెసకు హైదరాబాద్ కేంద్రంగా ఉందని.. అంతర్జాతీయంగా పేరొందిన టెక్ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, ఫేస్ బుక్ ఇక్కడ ఉన్నాయని కొనియాడారు. సేఫ్టీ సెంటర్ ఏర్పాటు ద్వారా సైబర్ భద్రత సమస్యలను వేగంగా పరిష్కరించే వీలుంటుందని హన్సెన్ పేర్కొన్నారు. ఆసియా పసిఫిక్ జోన్లో ఇప్పటి వరకు టోక్యోలో మాత్రమే గూగుల్ ఇంజనీరింగ్ సేఫ్టీ సెంటర్ ఉంది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే.. అది ఆసియా పసిఫిక్ జోన్లో రెండోది, ప్రపంచంలో ఐదోది అవుతుంది. మనదేశంలో సేఫ్టీ సెంటర్ ఏర్పాటు గురించి గూగుల్ సంస్థ ఈ ఏడాది అక్టోబరు 3న జరిగిన 'గూగుల్ ఫర్ ఇండియా 2024' కాన్‌క్లేవ్‌లోనే వెల్లడించింది. అప్పటి నుంచీ దీని కోసం వివిధ రాష్ట్రాలు పోటీ పడ్డాయి. సీఎం రేవంత్ అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన తర్వాత.. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపడంతో ఈ సెంటర్ హైదరాబాద్‌కు వచ్చిందని అధికారులు తెలిపారు. కాగా.. దేశంలోనే తొలి 'గూగుల్ పవర్డ్ ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్'ను కూడా ఇక్కడ ఏర్పాటు చేసే అవకాశం ఉందని ప్రభుత్వం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.

ఏమిటీ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్?
ఇటీవలికాలంలో సైబర్ దాడులు పెద్ద సమస్యగా మారింది. సామాన్యులపైనే కాదు.. పెద్దపెద్ద కంపెనీలపైనా సైబర్ నేరగాళ్లు విరుచుకుపడుతున్నారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఏటా రూ.వేల కోట్ల నష్టం వాటిల్లుతోంది. ఈ క్రమంలోనే సైబర్ భద్రత లక్ష్యంగా.. గూగుల్ సంస్థ మ్యూనిక్, డబ్లిన్, మలగ, టోక్యో నగరాల్లో గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్లను ఏర్పాటు చేసింది. సేఫ్టీ సెంటర్ అంటే.. ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్. ఇది అధునాతన, ఆన్‌లైన్ భద్రతా ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది. అత్యాధునిక పరిశోధన, కృత్రిమ మేధ ఆధారిత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, పరిశోధకులకు ఈ కేంద్రం సహకార వేదికగా ఉపయోగపడుతుంది. సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా పనిచేస్తుంది. ఇన్నాళ్లుగా టోక్యోలో ఉన్న సేఫ్టీ సెంటరే.. భారత్ సహా పలు ఆసియా దేశాలకు సేవలందిస్తూ వస్తోంది. పెరుగుతున్న సైబర్ సవాళ్ల నేపథ్యంలో భారత్‌లో ప్రత్యేక కేంద్రం ఏర్పాటుచేయాలని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ నిర్ణయించారు. గూగుల్ నిర్ణయంతో సైబర్ సెక్యూరిటీ రంగానికి సంబంధించిన అనేక కంపెనీలు ఇక్కడ తమ కార్యకలాపాలను ప్రారంభించడానికి ఆసక్తి చూపుతాయని.. ఫలితంగా వేలసంఖ్యలో కొత్త ఉద్యోగాలు వస్తాయని సైబర్ నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఏ రైతూ ఇబ్బంది పడకూడదు

**(1వపేజీ తరువాయి)**చెప్పారు. అయినప్పటికీ ప్రస్తుత ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో లోపాలు కనిపిస్తున్నాయని, అందు బాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించుకుని సమస్యలను అధిగమించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల నిర్లక్ష్యం, సహాయ నిరాకరణ కారణంగా రైతులు ఇబ్బందిపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు క్షేత్ర స్థాయికి వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియలో లోపాలపై ముఖ్యమంత్రి గురువారమిక్కడ ఉండవల్లిలోని తన నివాసం నుంచి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, కమిషనర్ జి.వీరపాండియన్, కార్పొరేషన్ ఎండీ మన్‌జీర్ జిలానీ అమూన్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని ఆదేశించారు.

## మహా గద్దెనెక్కిన ఫడ్నవిస్

**(1వపేజీ తరువాయి)**షిండే శివసేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి.
దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు. దేవేంద్ర ఫడ్నవీస్ తండ్రి గంగాధర్ ఫడ్నవీస్ జనసంఘ్, బీజేపీలో చురుగ్గా పని చేశారు. 1989లో ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించిన ఫడ్నవీస్ 22 ఏండ్ల వయసులోనే నాగ్‌పూర్ కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. 1997లో 27ఏండ్లకే మేయర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1999 నుంచి వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చిన ఆయన.. 2014లో మొదటిసారి మహారాష్ట్ర సీఎంగా ఎన్నికయ్యారు. 2019 నవంబర్ 23న రెండోసారి సీఎంగా ప్రమాణం చేశారు. అయితే, సరిపడా శాసనసభ్యుల బలం లేకపోవడంతో మూడు రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. 2022 జూన్‌లో శివసేనలో షిండే తిరుగుబాటు చేసి సీఎం సీఎంగా బాధ్యతలు చేపట్టారు. షిండే కేబినెట్‌లో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు.

## ఇస్రో ఖాతాలో మరో విజయం

**(1వపేజీ తరువాయి)**నౌకను అత్యంత దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంచుతుందని ఇస్రో చెబుతోంది. ప్రోబా-3 అనేది యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ కక్షలో తిప్పే మిషన్ . ఇది అధునాతన ఫార్మేషన్-ఫ్లైయింగ్ టెక్నాలజీ సాయంతో పనిచేస్తుంది. ఇందులో రెండు అంతరిక్ష నౌకలు ఉంటాయి. అవి కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఓకల్టర్ స్పేస్‌క్రాఫ్ట్. ఈ రెండూ ఎంపిక చేసిన కక్షలోకి చేరిన తర్వాత ఎంపిక చేసిన కాన్ఫిగరేషన్‌లో పని మొదలుపెడతాయి. వీటిని ఐరోపా అంతరిక్ష సంస్థ నియంత్రిస్తుంది. ఏకంగా 545 కిలోల బరువున్న ఈ రెండు ఉపగ్రహాలను 44.5 మీటర్ల పొడవైన పీఎస్ఎల్‌వీ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపుతున్నారు. ఇది ఎగిరే సమయంలో 320 టన్నుల బరువు ఉంటుంది. ప్రయోగించిన దాదాపు 18 నిమిషాల తర్వాత భూమికి 600 కి.మీ ఎత్తులో ఉపగ్రహాల్ని ఉంచుతారు.

## అమరావతికి మరో ప్రతిష్ఠాత్మక సంస్థ

**(1వపేజీ తరువాయి)**ఏర్పాటుకు సిద్దమైంది. అమరావతిలో బిట్స్ అమరావతిలో వేగంగా అడుగులు పడుతున్నా యి. మధ్యలో నిలిచిన పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. ప్రపంచ బ్యాంకు నుంచి అమరావతికి రుణం ఈ నెల చివరి వారంలో అధికారికంగా ఆమోదం పొందనుంది. అదే విధంగా ఇప్పటికే కేంద్రం అమరావతి నుంచి కొత్త రైల్వే లైన్ కు ఆమోదం తెలుపుతూ మంత్రివర్గంలో నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కొన్ని ప్రఖ్యాత సంస్థలు అమరావతిలో నెలకొల్పేందుకు ముందుకు వచ్చాయి. తాజాగా అమరావతి రాజధాని ప్రాంతంలో క్యాంపస్ ఏర్పాటుకు బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) ఆసక్తి వ్యక్తం చేసింది. " 50 ఎకరాల్లో ఏర్పాటు అమరావతిలో క్యాంపస్ కోసం సీఆర్డీఏ అధికారులతో కలిసి భూములను బిట్స్ ప్రతినిధులు పరిశీలించారు. అమరావతి పరిధిలోని కురగల్లు, వెంకటాయ పాలెంలోని స్థలాలను పరిశీలన చేసిన బిట్స్ ప్రతినిధులు సీఆర్డీఏ అధికారులతో చర్చలు చేసారు. రాజస్థాన్‌లోని పిలానీలో ఉన్న బిట్స్ విద్యాలయానికి ఇప్పటికే గోవా, హైదరాబాద్, దుబాయ్‌లలో క్యాంపస్‌లు ఉండగా, తాజాగా ఏపీ రాజధానిలోనూ క్యాంపస్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. అమరావతిలో 50 ఎకరాల విస్తీర్ణం లో తమ క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో బిట్స్ ఉంది. %ూణ% అధికారిక నిర్ణయం ప్రస్తుతం ఎస్ఆర్ఎం కొనసాగు తున్న ప్రాంతంలో తమ క్యాంపస్ ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, స్థలం పరిశీలించిన బిట్స్ ప్రతినిధులు సీఆర్డీఏ తో చర్చల సారాంశాన్ని తమ యాజమాన్యంకు వివరిస్తా మని వెల్లడించారు. ఆ తరువాత అమరావతిలో క్యాంపస్ ఏర్పాటు పై బిట్స్ యాజమాన్యం తుది ప్రకటన చేసే అవకాశం ఉంది.

## పోలీసుల అదుపులో హరీశ్,కౌసిక్

**(1వపేజీ తరువాయి)**రెడ్డితోపాటు మరో 20 మంది ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే గురువారం ఉదయం కొండాపూర్‌లోని కౌశిక్ రెడ్డి నివాసం వద్దకు భారీగా పోలీసులు చేరుకుని అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్ పోలస్ స్టేషన్‌కు తరలించారు. కౌశిక్ రెడ్డిపై బీఎన్ఎస్ 57, 126(2), 132, 224, 333, 451(3), 191(2), r/w 190, r/w3(5) సెక్షన్ల కింద బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనను కోర్టుకు తరలించేందుకు సిద్ధమవుతున్నవారు. మరోవైపు, కౌశిక్ రెడ్డి తరపు లాయర్లు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోగా.. పోలీసులు వారిని లోపలికి అనుమతించలేదు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అరెస్ట్ చేయడం ఏంటని పోలీసులతో న్యాయవాదులు వాగ్వాగానికి దిగారు. ఇది ఇలావుండగా, కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేస్తారనే సమాచారంతో అంతకుముందే పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, జగదీశ్ రెడ్డితోపాటు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కౌశిక్ రెడ్డి ఇంట్లోకి వెళ్లేందుకు హరీశ్ రావు ప్రయత్నించగా.. పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. ఇంటి గేట్లు దూకేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలను కూడా పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపారు. ఆ తర్వాత హరీశ్ రావును గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడ్నుంచి తరలించారు. అయితే, హరీశ్ రావును తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకునేందుకు కార్యకర్తలు యత్నించారు. ఆ తర్వాత కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

## హరీశ్ రావును అరెస్టు చేయొద్దు

**(1వపేజీ తరువాయి)**చేసింది.
పంజాగుట్ట పోలీసులు తనపై నమోదు చేసిన కేసు రాజకీయ కక్షలో భాగమని ఆరోపిస్తూ హరీశ్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తప్పుడు కథనాల ఆధారంగా తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆయన అభ్యర్థించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎప్పుడో జరిగిపోయిన వ్యవహారమని గుర్తుచేస్తూ, చక్రధర్ గౌడ్ ఇంత ఆలస్యంగా ఫిర్యాదు చేయడం వెనక రాజకీయ కక్ష సాధింపు కోణం ఉందని వాదించారు. ఫిర్యాదులోని అంశాలపై కనీసం ప్రాథమిక విచారణ కూడా జరపకుండా పోలీసులు తనపై కేసు నమోదు చేశారని ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అరెస్టు చేస్తే తన రాజకీయ జీవితం, వ్యక్తిగత ప్రతిష్ఠ దెబ్బతింటాయని కోర్టుకు విన్నవించారు. ఈ పిటిషన్ పై ఫిర్యాదు జరిపిన హైకోర్టు... తాజాగా హరీశ్ రావుకు ఊరట కల్పిస్తూ ఆదేశాలు జారీచేసింది.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానిస్తాం

**(1వపేజీ తరువాయి)**చెప్పాలన్నారు. కానీ వారు సభకే రావడం లేదన్నారు. ఈ నెల 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని, దీనికి సంబంధించి ఏమైనా సూచనలు ఉంటే అక్కడ చెప్పాలన్నారు.
కాగా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన వారికే ప్రభుత్వం ఇల్లు చెందాలనేది తమ లక్ష్యమన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**(1వపేజీ తరువాయి)**పెట్టుకొని వసతులను కల్పిస్తున్నామ న్నారు. రోగులు ఇబ్బంది పడకుండా ప్రత్యేకంగా ఓపి నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, డయాలసిస్ రోగులు రోజురోజుకు పెరుగుతున్న కారణంగా మరిన్ని డయాలసిస్ యంత్రాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ఈ మేరకు సిఎస్ఆర్ ఫండ్స్ తో ప్రతిపాదనలు పంపిస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ తో చర్చించా.. త్వరలోనే సమస్యల పరిష్కారం ఎంజీఎం ఆస్పత్రిలో సిబ్బంది కొరత గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించానని, త్వరలో ఆ సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. ఆస్పత్రిలో నూతనంగా ఫార్మసీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. రోగులకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు కలెక్టర్ కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, ఎంజీఎం లో మెరుగైన సేవలు కోసం ఒకటికి పది సార్లు కలెక్టర్ సందర్శిస్తున్నారని కొండా సురేఖ అన్నారు. ఎంజీఎం ఆస్పత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఆత్రం సక్కు

**(1వపేజీ తరువాయి)**కుమార్ గౌడ్ సమక్షంలో వారు అధికార పార్టీలో చేరారు.ఆత్రం సక్కు 2009, 2019లో ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఈ రెండు పర్యాయాలు కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచే విజయం సాధించారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచి ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. గత లోక్ సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ చేతిలో ఓడిపోయారు.ఆదిలాబాద్ మాజీ ఎంపీ, బీజేపీ నేత సోయం బాపురావు 2019లో బీజేపీ నుంచి పోటీ చేసి గెలిచారు. 2024లో బీజేపీ గోడం నగేశ్‌కు టిక్కెట్ ఇచ్చింది. ఆయన అప్పటి నుంచే అసంతృప్తితో ఉన్నారు. తాజాగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో పార్టీ కార్యాలయంలో వారు కాంగ్రెస్ జెండా కప్పుకున్నారు. మహేశ్ కుమార్ గౌడ్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు సీరియస్!

**(1వపేజీ తరువాయి)**భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేసిందని ఏఏజీ హైకోర్టుకు తెలిపారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే నిధులను 40 శాతం పెంచినట్లు తెలిపారు.
పీఎం పోషణ్ పథకంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాలని విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. కమిటీల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ కమిటీలు సరిగ్గా పని చేసేలా ఆదేశించాలని కోర్టును కోరారు. తదుపరి విచారణను కోర్టు 6 వారాలకు వాయిదా వేసింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ శుక్రవారం 06 । డిసెంబర్ । 2024



## పోలీసులపై రాళ్లదాడి.. పోలీస్ అధికారికి గాయాలు

**న్యూఢిల్లీ-నవభూమి:**ఇరానీ గ్యాంగ్ సభ్యులను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా పోలీసులపై రాళ్లదాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనలో ఒక పోలీస్ అధికారి గాయపడ్డారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఇరానీ గ్యాంగ్ సభ్యులు చైన్ స్నాచింగ్‌లతో సహా పలు నేరాలకు పాల్పడుతున్నారు. ముంబైలోని అంధేరీ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసుల బృందం క్రిమినల్ కేసులో నిందితుడిని పట్టుకునేందుకు బుధవారం రాత్రి అంబివ్లీ ప్రాంతానికి వెళ్లింది.




కాగా, ఈ సందర్భంగా ఇరానీ గ్యాంగ్‌తో సంబంధం ఉన్న వ్యక్తులు పోలీసులపైకి రాళ్లు రువ్వారు. ఈ సంఘటనలో ముంబై పోలీస్ అధికారి గాయపడ్డారు. అయితే రాళ్లదాడికి పాల్పడిన వారిలో నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. మనోవైపు ఈ రాళ్ల దాడికి సంబంధించిన ఫొటోలు, వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## ప్రోబా - 3 సక్సెస్.. శాస్త్రవేత్తలకు ఇస్రో చైర్మన్ అభినందనలు




**న్యూఢిల్లీ-నవభూమి:**భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరోసారి చరిత్ర సృష్టించింది. గతంలో ఆదిత్య ఎల్-1 మిషన్‌ను చేపట్టిన ఇస్రో తాజాగా.. ప్రోబా-3 మిషన్ ప్రయోగించింది. ఇవాళ సాయంత్రం చేపట్టిన ఈ ప్రయోగం సక్సెస్ అయ్యింది. సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలకు ఇస్రో చైర్మన్ ఎస్. సోమ్‌నాథ్ అభినందనలు తెలిపారు. ప్రోబా-3 ఉపగ్రహాలను విజయవంతంగా నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు చెప్పారు.ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ప్రోబా-3ని ప్రయోగించింది. ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి. మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు. కృత్రిమ గ్రహణాన్ని సృష్టించడం ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాను అధ్యయనం చేయడమే ప్రోబా-3 లక్ష్యం. ఆ రెండు ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి.

## రోడ్డు ప్రమాదాల్లో ఏడాదిలో 1.68లక్షల మంది దుర్మరణం.. ఆందోళన వ్యక్తం చేసిన నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత ప్రయత్నం చేసినా ఏడాది కాలంలో 1.68లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని.. ఇందులో 60శాతం మంది యువకులేనన్నారు. కేంద్రమంత్రి లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు, ప్రాజెక్టుల్లో నిర్లక్ష్యం, టోల్ సెంటర్ల సంఖ్య వరకు పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ ఎంపీ హనుమాన్ బెనివాల్ లోక్‌సభలో ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్‌వే లోపాలను ఎత్తి చెప్పారు. ఇప్పటి వరకు 150 మంది మృతి చెందారని.. దౌసాలోనే 50 మందిపైగా మరణించారని నాగౌర్ ఎంపీ తెలిపారు. ఎక్స్‌ప్రెస్‌వేపై నియమించిన కాంట్రాక్టర్‌లు, అధికారులపై చర్యలు, విచారణ నివేదికకు సంబంధించిన సమాచారం ఇవ్వాలని కోరారు. దీనికి ఆయన బదులిచ్చారు. దేశంలోనే అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే అని, ప్రపంచంలోనే అతి తక్కువ సమయంలో నిర్మించినట్లు తెలిపారు.రూ.లక్ష కోట్ల ఖరీదుతో వేశామన్నారు. పలుచోట్ల రోడ్డు దెబ్బతిందని.. మరమ్మతులు చేపట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఈ విషయంలో నలుగురు కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులపై చర్యలు తప్పవన్నారు. నిర్ణీత సమయంలో పనులు చేయాలని కోరుకుంటున్నామని.. కాంట్రార్టులు గడువులోగా పనులు చేయాల్సిందేనన్నారు. ఎవరితో ఏ విషయంలోనూ రాజీపడబోమన్నారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా దేశంలో ఏడాది కాలంలోనే 1.68లక్షల మంది మరణించారన్నారు. ఇందులో 60శాతం యువకులే ఉన్నారని.. ఇది విచారకరమన్నారు. ప్రమాదాలను అరికట్టేందుకు సమాజం సహకరించాలన్నారు. ఏ అల్లర్లలోనూ ఇంత మంది చనిపోలేదని.. రోడ్డు ప్రమాదాల్లోనేనన్నారు. చనిపోయిన వారిలో 60శాతం మంది బాలబాలికలు ఉన్నాయన్నారు. మహారాష్ట్ర శాసన మండలిలో తాను ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో గాయపడితే నాలుగుచోట్ల ఎముకలు విరిగాయని.. ఈ పరిస్థితిని అర్థం చేసుకున్నానన్నారు. రోడ్డు భద్రత విషయంలో ఎంపీలు సైతం సహకరించాలని కోరారు.

## బాబా సిద్ధిఖీ కంటే ముందు సల్మాన్ హత్యకు షూటర్ల ప్లాన్..!



**న్యూఢిల్లీ-నవభూమి:**ఎన్సీపీ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ అక్టోబరు 12న దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. సిద్ధిఖీని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కాల్చి చంపింది. ఆ కేసుపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ దర్యాప్తులో తాజాగా కీలక విషయాలు వెల్లడయ్యాయి.

బాబా సిద్ధిఖీపై ఫైరింగ్ చేసిన ముగ్గురు షూటర్లు.. ముందుగా సల్మాన్ ఖాన్ ను హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు తేలింది . అయితే, అది సాధ్యం కాకపోవడంతోనే సిద్ధిఖీని హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. తమ హిట్ లిస్ట్‌లో సల్మాన్ ఖాన్ టాప్‌లో ఉన్నట్లు షూటర్లు విచారణలో వెల్లడించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ముందుగా నటుడిని హత్య చేయాలని షూటర్లు ప్లాన్ చేసుకున్నప్పటికీ.. టైట్ సెక్యూరిటీ కారణంగా సల్మాన్ వద్దకు వెళ్లలేకపోయారు. దీంతో సిద్ధిఖీని టార్గెట్ చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి.

## షిండే శకం ముగిసింది.. ఆయన మళ్లీ సీఎం కాలేరు : సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ-నవభూమి:**మహారాష్ట్రలో గత పది రోజులుగా కొనసాగుతున్న సస్పెన్స్‌కు తెరపడింది. రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఎరు ఖరారైన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని బీజేపీ బుధవారం అధికారికంగా ప్రకటించింది. డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లు ఎన్నికయ్యారు. ఇవాళ సాయంత్రం 5:30 గంటలకు ఫడ్నవీస్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో శివసేన (యూటీబీ) నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇక షిండే శకం ముగిసింది' అని వ్యాఖ్యానించారు.

ఏక్‌నాథ్ షిండే ని బీజేపీ ఇన్ని రోజులూ ఉపయోగించుకుందని.. ఇప్పుడు మాత్రం పక్కకు నెట్టేసిందని వ్యాఖ్యానించారు. 'షిండేని బీజేపీ పావులా వాడుకుంది. ఇప్పుడు పక్కకు నెట్టేసింది. ఇక షిండే శకం ముగిసింది. ఆయన మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాలేరు. ఆయన అవసరం కూడా బీజేపీకి లేదు. అవసరమైతే షిండే పార్టీని కూడా బీజేపీ విచ్ఛిన్నం చేయగలదు. ఇది ప్రధాని మోదీ రాజకీయ పంథా' అని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు. మహాయుతికి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ.. 15 రోజులైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయారని రౌత్ అన్నారు. అంటే వారి కూటమిలో ఏదో లోపం ఉందని అర్థమవుతోందన్నారు. అది ఇవాళ కాకపోయినా తర్వాతైనా బయటకి వస్తుందని చెప్పుకొచ్చారు.కాగా, బుధవారం విధాన్ భవన్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యేలు ఫడ్నవీస్‌ను బీజేపీ ఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కానున్నారని, మహారాష్ట్రలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతున్నట్టు బీజేపీ పరిశీలకులు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, విజయ్ రూపాని ప్రకటించారు. దీంతో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ సిండే, అజిత్ పవార్ నేతృత్వంలోని మహాయుతి ప్రతినిధి బృందం బుధవారం సాయంత్రం గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరింది. గురువారం సాయంత్రం 5.30 గంటలకు దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మూడోసారి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు.

ఉప ముఖ్యమంత్రులుగా షిండే, పవార్

ఫడ్నవీస్‌తో పాటు ఉప ముఖ్యమంత్రులుగా శివసేన నేత, మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి తీసుకునేందుకు మొదట షిండే మొండికేశారు. ఆయనను డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించాల్సిందిగా బీజేపీ అధిష్ఠానం, ఫడ్నవీస్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఆయన స్పందించలేదు. చివరకు బుధవారం సాయంత్రం అంగీకరించిన షిండే.. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రకటించారు.

## చిరుతను పట్టుకుని.. గొంతునొక్కి చంపారు



లక్నో-నవభూమి: పలువురిపై దాడి చేసి గాయపర్చిన చిరుతను స్థానికులు పట్టుకున్నారు. ఆ తర్వాత దారుణంగా ప్రవర్తించారు. దాని గొంతునొక్కి చంపారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అటవీశాఖ అధికారులు వారిపై చర్యలకు సిద్ధమయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్ గంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మంగళవారం నౌతన్వా పోలీస్ స్టేషన్ పరిధిలోని చక్దా తోలా లాల్‌పూర్ గ్రామ సమీపంలో చిరుతపులి కనిపించింది. కొంతమంది యువకులు దానిని వెంబడించారు. దీంతో ఆ చిరుత రోహిన్ నదిలోకి దూకింది.కాగా, కొందరు వ్యక్తులు ఆ నదిలోకి దిగారు. వృద్ధాప్యం వల్ల అనారోగ్యంతో కనిపించిన ఆ చిరుతను పట్టుకున్నారు. దానిని బయటకు తీసుకువచ్చారు. ఆ తర్వాత కొందరు యువకులు ఆ చిరుత గొంతు నొక్కి చంపారు. అక్కడున్న కొందరు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లలో దీనిని రికార్డ్ చేశారు.మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. చిరుతను గొంతు నొక్కి చంపడంపై నెటిజన్లు మండిపడ్డారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో అటవీశాఖ అధికారులు స్పందించారు. చిరుత మృతదేహాన్ని గోరఖ్‌పూర్ జూ ఆసుపత్రికి తరలించి పోస్ట్‌మార్టం నిర్వహించారు. అనంతరం అక్కడ ఖననం చేశారు. వృద్ధాప్యం వల్ల బలహీనంగా ఉన్న ఆ చిరుతను గొంతు నొక్కి చంపిన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారులు వెల్లడించారు.

## వీడిన ట్రిపుల్ మర్డర్ మిస్టరీ.. కుమారుడే హంతకుడు



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ట్రిపుల్ మర్డర్ మిస్టరీ వీడింది. కుమారుడే హంతకుడని పోలీసులు నిర్ధారించారు. అతడ్ని అరెస్ట్ చేశారు. బుధవారం ఉదయం దక్షిణ ఢిల్లీ నెబ్ సరాయ్ ప్రాంతంలోని ఇంట్లో 51 ఏళ్ల రాజేష్ కుమార్, 46 ఏళ్ల భార్య కోమల్, 23 ఏళ్ల కుమార్తె కవిత కత్తిపోట్లతో మరణించారు. తాను మార్నింగ్ వాక్‌కు వెళ్లానని ఇంటికి తిరిగి రాగా తన తల్లిదండ్రులు, సోదరి కత్తిపోట్లతో చనిపోయారని వారి కుమారుడైన 20 ఏళ్ల అర్జున్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కాగా, ట్రిపుల్ మర్డర్‌పై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. అర్జున్ మార్నింగ్ వాక్‌కు వెళ్లలేదని, ఇంటి నుంచి బయటకు వచ్చి పొరుగువారిని పిలిచినట్లు తెలుసుకున్నారు. దీంతో అతడిపై అనుమానం వ్యక్తం చేసి అదుపులోకి తీసుకున్నారు.మరోవైపు అర్జున్‌ను పోలీసులు ప్రశ్నించగా తల్లిదండ్రులు, సోదరిని తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. తండ్రి తనను ఎప్పుడూ అవమానించడంతో పగపెంచుకున్నట్లు తెలిపాడు. అలాగే తల్లిదండ్రులు తన అక్క పట్ల ఎక్కువ ప్రేమ చూపడంతోపాటు ఆస్తిని ఆమెకు ఇచ్చేందుకు వీలునామా రాయడం కూడా వారిపై ద్వేషం పెంచిందని చెప్పాడు.కాగా, బుధవారం తల్లిదండ్రుల పెళ్లి రోజు కావడంతో వారి హత్యకు ప్లాన్ చేసినట్లు అర్జున్ తెలిపాడు. తెల్లవారుజామున తొలుత నిద్రిస్తున్న సోదరిని, తండ్రిని, ఆ తర్వాత తల్లిని ఆర్మీ కత్తితో వారి గొంతులపై పొడిచి హత్య చేసినట్లు పోలీసులకు చెప్పాడు. దీంతో అర్జున్‌ను అరెస్ట్ చేసి ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నారు.

## కూనో నేషనల్ పార్కులోకి మరో రెండు మగ చీతాలు..



**భోపాల్:-నవభూమి:** మధ్యప్రదేశ్‌లోని కూనో నేషనల్ పార్క్‌లోకి మరో రెండు చీతాలు అడుగు పెట్టాయి. అంతర్జాతీయ చీతా దినోత్సవం సందర్భంగా అగ్ని, వాయు అనే రెండు మగ చీతాలను నేషనల్ పార్కులోకి బుధవారం విడుదల చేశారు. ఇన్నాళ్లు ఎన్‌క్లోజర్‌లో ఉన్న వాటిని.. భద్రతకు సంబంధించిన అన్నిరకాల చర్యలు తీసుకున్న తర్వత అడవిలో స్వేచ్ఛగా విహరించేందుకు విడిచిపెట్టామని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, లయన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉత్తమ్ కుమార్ శర్మ వెల్లడించారు. దీంతో తమ సఫారీ యాత్ర సందర్భంగా ఈ రెండు అద్భుతమైన జంతువులను టూరిజం జోన్‌లో చూసేందుకు సందర్శకులు అవకాశం కలుగుతుందన్నారు. అంతర్జాతీయ చీతా దినోత్సవాన్ని పురస్కరించుకుని అగ్ని, వాయు అనే రెండు మగ చీతాలను విజయవంతంగా కూనో నేషనల్ పార్క్ పారాండ్ ఫారెస్ట్ ఏరియాలో విడిచిపెట్టామన్నారు. రెండు చీతాలు పూర్తి ఆరోగ్యవంతంగా ఉన్నాయని తెలిపారు. పారాండ్ ప్రాంతం అహేరా టూరిజం జోన్‌లోకి వస్తుందని, సందర్శకులు తమ సఫారీ యాత్ర సందర్భంగా వాటిని చూడొచ్చన్నారు. నేషనల్ పార్క్‌లోకి విడిచిపెట్టడానికి ముందు ఈ రెండు చీతాలను బోనుల్లో ఉంచి సంరక్షించారు. ప్రస్తుతం కునో నేషనల్ పార్క్‌లో 12 కూనలు సహా 24 చీతాలు ఉన్నాయి. దేశంలో తగిన ఆవాస ప్రాంతాలు లేకపోవడం, వేట తదితర కారణాలతో 70 ఏళ్ల క్రితం అంతరించిపోయాయి. చివరి చీత 1947లో ఛత్తీగఢ్‌లో కనిపించింది. దేశంలో చీతాలు అంతరించి పోయాయి అని ప్రభుత్వం 1952లో ప్రకటించింది.మళ్లీ వాటి ఉనికిని చాటాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చీతా ప్రాజెక్టును చేపట్టింది ఈ క్రమంలో 2022 సెప్టెంబర్ 17న నమీబియా నుంచి తెప్పించిన 8 చీతాలను ప్రధాని మోదీ కునో నేషనల్ పార్క్ ఎన్‌క్లోజర్‌లలోకి విడుదల చేశారు. వాటిలో ఐదు ఆడ, మూడు మగ చీతాలు ఉన్నాయి. అనంతరం 2023 ఫిబ్రవరిలో మరో 12 చీతాలను దక్షిణాఫ్రికా నుంచి తెప్పించి పార్క్‌లో వదిలారు. ప్రస్తుతం కునో పార్క్‌లో 24 చీతాలు ఉండగా వాటిలో 12 పెద్దవి, అనేక కూన చీతలు ఉన్నాయి.

## ఢిల్లీలో మెరుగుపడిన గాలి నాణ్యత.. 165గా ఏక్యూఐ లెవల్స్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీలో వాయు కాలుష్యం మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 165గా నమోదైంది.ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 178, ఛాందినీ చౌక్ వద్ద 194, ఐటీవో ప్రాంతంలో 130, వాజీపూర్‌లో 152, ఓఖ్లా ఫేజ్-2 వద్ద 147, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 145, పట్పర్గంజ్‌లో 164, ఆయా నగర్‌లో 107, లోధి రోడ్డులో 128, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ 3 వద్ద 162, పంజాబీ భాగ్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 152గా నమోదైంది. అదే సమయంలో కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఆర్కేపురంలో 204, ముంద్కాలో 222, షాదీపూర్‌లో 249, నెహ్రూ నగర్‌లో 247, జహన్‌గిర్‌పురిలో 206గా గాలి నాణ్యత సూచీ నమోదైంది.గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.


## ఈ శీతాకాలంలో చలి లేనట్టే..! సాధారణం కంటే ఎక్కువగానే గరిష్ఠ ఉష్ణోగ్రతలు..



**న్యూఢిల్లీ-నవభూమి:**ఈ శీతాకాలంలో తీవ్రమైన చలి ఉండే అవకాశం లేదని భారత వాతావరణశాఖ అంచనా వేసింది. డిసెంబర్-ఫిబ్రవరి మధ్య దేశంలోని ఉత్తర-పశ్చిమ, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లోని చాలా ప్రాంతాల్లో కోల్డ్ వేవ్స్ వీచే రోజుల సంఖ్య తక్కువగా ఉంటాయని అంచనా. వాతావరణశాఖ అంచనా మేరకు.. చాలా ప్రాంతాల్లో శీతాకాలంలో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నది. లా నినా పరిస్థితులు ఏర్పడకపోవడంతో ఈ ఏడాది శీతాకాలం సాధారణం కంటే వేడిగా ఉంటుందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. ఫసిఫిక్ మహాసముద్రం, ఎగువ వాతావరణం మధ్య పరస్పర చర్యల వల్ల లా నినా పరిస్థితి ఏర్పడుతుంది. లా నినా సాధారణంగా చల్లి శీతాకాలంతో సంబంధం ఉంటుంది. కానీ, ఈ ఏడాది ఈ దృగ్విషయం జరుగలేదు. లా నినా సమయంలో ట్రేడ్ విండ్స్ బలంగా మారుతాయి. దాంతో పెద్ద మొత్తంలో నీరు పశ్చిమ ఫసిఫిక్ ప్రాంతం వైపు కదులుతుంది. తూర్పు పసిఫిక్ ప్రాంతంలో ఉష్ణోగ్రతలను చల్లబరుస్తుంది.

అయితే, లా నినా పరిస్థితులు జనవరి, ఫిబ్రవరి 2025 నాటికి అభివృద్ధి చెందే అవకాశం ఉంది. కొత్త సంవత్సరం ప్రారంభం నాటికి లా నినా పరిస్థితులు పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా.. డిసెంబర్ మాసంలో దేశం మొత్తం సాధారణం కంటే ఎక్కువగా వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉన్నది. ఇది లాంగ్ పీరియడ్ యావరేజ్ (%ూూూ%) కంటే 121శాతం ఎక్కువ. ద్వీపకల్పంలోని చాలా ప్రాంతాలు, పశ్చిమ-మధ్య భారతదేశం, తూర్పు-మధ్య భారతం, ఈశాన్య భారతంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. భారతదేశంలోని దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉంది. అంటే దీర్ఘకాల ఎల్‌పీఏలో 131శాతం కంటే ఎక్కువ. దక్షిణ ద్వీపకల్పంలో తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, కోస్తాంధ్ర, యానాం, రాయలసీమ, కేరళ, సౌత్ ఇంటీరియర్ కర్ణాటక ఉన్నాయి.

## ఉద్యోగం కోసం యుద్ధాన్ని లెక్కచేయక!



**లక్నో-నవభూమి:** ఏడాదికాలంగా యుద్ధంలో కూరుకుపోయిన ఇజ్రాయెల్‌కు వెళ్లేందుకు ప్రపంచ దేశాల ప్రజలు ధైర్యం చేయడం లేదు. అయితే, మన దేశంలోని ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువకులు మాత్రం సంక్షోభంలో ఉన్న దేశాన్ని వెతుక్కుంటూ వెళ్తున్నారు. ఇజ్రాయెల్‌లో వివిధ రంగాల కార్మికులకు తీవ్ర కొరత ఉంది. పాలస్తీనా నుంచి వచ్చే కార్మికులపై ఆంక్షలతో కొరత మరింత పెరిగింది. దీంతో ఆ దేశ పాపులేషన్, ఇమిగ్రేషన్ అండ్ బార్డర్ అథారిటీ(పీఐబీఏ), భారత నేషనల్ స్కిల్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్ఎస్‌డీసీ) కలిసి యూపీలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించాయి.నవంబర్ 26 నుంచి డిసెంబర్ 3 వరకు జరిగిన నియామక కార్యక్రమానికి వందలాదిగా యువకులు హాజరయ్యారు. వీరంతా ఐటీఐ, డిగ్రీ, పీజీ వంటి కోర్సులు చదివిన వారే. యూపీలో నిరుద్యోగం తీవ్రంగా ఉండటం, ఏదైనా పని దొరికినా చాలీచాలని వేతనం కారణంగానే ఇజ్రాయెల్ వెళ్లాలని అనుకుంటున్నట్టు యువకులు చెప్తున్నారు. ఇక్కడ రోజుకు రూ.500 దొరకడం కూడా కష్టమేనని, ఇజ్రాయెల్‌లో నెలకు రూ.1.37 లక్షల నుంచి రూ.1.92 లక్షల వరకు వేతనం వస్తున్నదని, అందుకే యుద్ధం జరుగుతుందని తెలిసినా వెళ్తున్నామని అంటున్నారు.

## బంగ్లాదేశ్‌లో నరమేధం సృష్టిస్తున్నారు: షేక్ హసీనా



**న్యూయార్క్:-నవభూమి:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తాత్కాలిక నేత మహమ్మద్ యూనుస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మైనార్టీలను తీవ్ర ఊచకోస్తున్నట్లు ఆమె ఆరోపించారు. న్యూయార్క్‌లో ఆమె వర్చువల్ సందేశం ఇచ్చారు. యూనుస్ సర్కారు నరమేధానికి పాల్పడుతున్నట్లు ఆమె తెలిపారు. మైనార్టీలతో పాటు హిందువులపై దాడులను అరికట్టడంలో విఫలమైనట్లు పేర్కొన్నారు. తనను, తన సోదరి షేక్ రెహానాను కూడా యూనుస్ ప్రభుత్వం హత్య చేసేందుకు ప్లాన్ వేసిందన్నారు. తన తండ్రి షేక్ ముజీబుర్ రెహ్మాన్‌ను చంపిన మాదిరిగానే హత్యకు కుట్ర జరిగిందన్నారు. ముజ్బిర్ రెహ్మాన్‌ను 1975లో హత్య చేశారు.ఆగస్టులో ప్రధాని పదవికి రాజీనామా చేసిన ఆమె.. తొలుత ఇండియాలో తలదాచుకున్న విషయం తెలిసిందే. భారీ స్థాయిలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు వెల్లువెత్తడంతో ఆమె దేశం విడిచి పారిపోయారు. అయితే ఆ ఘటన తర్వాత తొలిసారి హసీనా బహిరంగంగా మాట్లాడారు. ఊచకోతకు పాల్పడినట్లు తనపై ఆరోపణలు చేస్తున్నారని, కానీ నిజానికి యునుస్ నరమేధం సృష్టిస్తున్నారని, చాలా సూక్ష్మ పద్ధతిలో ఆ ప్రక్రియ జరుగుతోందని హసీనా ఆరోపించారు. విద్యార్థి సంఘాల కోఆర్డినేటర్లు, యునుస్ కలిసి ఈ ఘాతుకానికి పాల్పడుతున్నట్లు ఆమె తెలిపారు.

## బైక్ రైడర్‌ను బ్యానెట్‌పై ఎక్కించుకుని ఈడ్చుకెళ్లిన ఆడీ డ్రైవర్.. షాకింగ్ వీడియో

**న్యూఢిల్లీ-నవభూమి:** మహారాష్ట్ర పూణెలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఓ ఆడీ కారు డ్రైవర్ బైక్ రైడర్‌ని ఢీ కొట్టి.. అలాగే మూడు కిలోమీటర్ల మేర ఈడ్చుకెళ్లాడు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.ఈ ఘటన పూణెలోని పింప్రి --చించ్‌వాడ్ టౌన్‌షిప్ వద్ద చోటు చేసుకుంది. డిసెంబర్ 1వ తేదీ రాత్రి సమయంలో లగ్జరీ ఆడీ కారు అతి వేగంగా



వెళ్తూ.. ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో బైక్ రైడర్ కారు బ్యానెట్‌పైకి ఎగిరిపడ్డాడు. అనంతరం కారును ఆపకుండా డ్రైవర్ అలాగే రెండు నుంచి మూడు కిలోమీటర్ల మేర ముందుకు వెళ్లిపోయాడు. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు.

## తెరవెనుక దోపిడీ..

దేశంలో కష్టపడే ప్రజలున్నారు. రోజురోజుకు సంపద పెరుగుతూనే ఉన్నది. కానీ, ఆ పెరిగిన సంపద కొంతమంది చేతుల్లోకి చేరిపోతున్నది. పాలకులు తమ ఆశ్రిత పెట్టుబడిదారులకు ప్రజల ఆస్తులను, ప్రకృతి సంపదను దోచిపెడుతున్నారు. పెట్టుబడిదారుల నష్టాలను సోషలైజ్ చేస్తూ, వారి లాభాలను మాత్రం ప్రైవేటైజ్ చేస్తున్నారు. అందుకు ఉదాహరణే దేశంలో పేరుమోసిన ఆశ్రిత పెట్టుబడిదారుడు గౌతమ్ అదానీ. అధికార పీఠాలపై ఆసీనులైన వాళ్ల అండదండలతో వ్యాపార సామ్రాజ్యాన్ని అదానీ విస్తరించిన తీరును చూస్తుంటే ప్రజలు కట్టబెట్టిన అధికారాన్ని పాలకులు ఎంత బహిరంగంగా హేళన చేస్తున్నారో అర్థమవుతున్నది. ప్రభుత్వ పెద్దలను మచ్చిక చేసుకోవడం, కీలక వ్యక్తులకు లంచాలు కుమ్మరించడం ప్రభుత్వాల అండదండలతో సంపద పెంచుకోవడం.. ఇదీ అదానీ వ్యాపార సూత్రం.

మన దేశంలోనే కాదు, విదేశాల్లోనూ అదానీ వ్యాపారాలపై ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. భారత ప్రధాని మోదీ ఒత్తిడి మేరకే విద్యుత్ ప్రాజెక్టును కట్టబెట్టాల్సి వచ్చిందని స్వయంగా శ్రీలంక విద్యుత్ శాఖ ప్రతినిధులు ఆ దేశ పార్లమెంట్‌లో ప్రకటించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అయితే, ఇలా పెద్దల అండదండలతో దూసుకుపోతున్న అదానీ అమెరికాలో మాత్రం చతికిలపడ్డాడు. అమెరికాలో పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బును భారత్‌లోని పలు రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్యులకు లంచాలుగా ఇచ్చారని అగ్రరాజ్యం తాజాగా ఓ కేసు నమోదు చేసింది. అంతేకాదు, అరెస్టుకు వారంట్ కూడా జారీ చేసింది. దీంతో కెన్యా వెంటనే అదానీతో ఉన్న ఒప్పందాలను రద్దు చేసుకున్నది. ప్రధాన విమానాశ్రయ అభివృద్ధి, 30 ఏండ్ల నిర్వహణ కోసం రూ.15,631 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు కెన్యా ప్రభుత్వం అదానీతో గతంలో ఒప్పందం చేసుకున్నది. అలాగే పవర్ లైన్ల నిర్మాణానికి రూ.6,218 కోట్లతో అగ్రిమెంట్ కుదుర్చుకున్నది. ఎప్పుడైతే అమెరికా కేసు నమోదు చేసిందో ఆ వెంటనే ఈ రెండు ఒప్పందాలను రద్దు చేసుకున్నట్టు కెన్యా అధ్యక్షుడు రూటో తేల్చిచెప్పారు.టీఆర్‌ఎస్, బీఆర్‌ఎస్‌గా రూపాంతరం చెందిన తర్వాత కేసీఆర్ 2023 ఫిబ్రవరిలో నాందేడ్‌లో తొలి బహిరంగ సభ నిర్వహించారు. ఆ సభ అనంతరం నేషనల్ మీడియాతో మాట్లాడిన కేసీఆర్ బీజేపీ, అదానీ స్నేహాన్ని ఎండగట్టారు. ‘అదానీ కంపెనీలో ఎల్‌ఐసీ రూ.80 వేల కోట్ల పెట్టుబడి పెట్టడం సరికాదు. ప్రపంచంలోనే అతిపెద్ద బీమా కంపెనీ అయిన ఎల్‌ఐసీ వ్యవహారంలో కేంద్రం ఎందుకు జోక్యం చేసుకుంటున్నది? అదానీ అవినీతిపై కేంద్రం జాయింట్ పార్లమెంటరీ కమిటీ-జేపీసీ ఏర్పాటు చేయాలి’ అని డిమాండ్ చేశారు.ఇలా అంతర్జాతీయంగా అవినీతి ముద్ర వేసుకున్న అదానీని అటు భారత్‌లో, ఇటు మన తెలంగాణలో నెత్తికెత్తుకోవడానికి కారణాలేమిటో ఏలికలకే తెలియాలి. అదానీ అరెస్టుకు అమెరికా కోర్టు వారంట్ జారీ చేయడంతో భారత్‌లో అంటకాగినవాళ్లంతా ఉలిక్కిపడ్డారు. ఇక తెలంగాణ విషయానికి వస్తే ప్రతిపాదిత స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల చందాను తీసుకోవడానికి సిద్ధంగా లేమంటూ సీఎం రేవంత్‌రెడ్డి వెనుకడుగు వేశారు. కానీ, అదానీతో చేసుకున్న ఒప్పందాలపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పూణెలో పర్యటించిన రేవంత్ మోదీ, అదానీ కలిసి దోపిడీకి ప్లాన్ చేశారని, మరాఠీలు ఆదమరిస్తే ఆర్థిక రాజధాని ముంబై ఆగమైతుందని విమర్శించారు. మహారాష్ట్రలో దోపిడీ కోసం పెట్టుబడులు పెట్టే అదానీ.. రేవంత్‌రెడ్డితో చేసుకునే ఒప్పందాల ద్వారా తెలంగాణను ఉద్ధరిస్తారా అనే విషయమై ఆయనే సెలవియ్యాలి. ఇక్కడ విషయం రూ.100 కోట్ల చందాకు సంబంధించినది మాత్రమే కాదు, దావోస్‌లో అదానీ కంపెనీలతో రేవంత్‌రెడ్డి చేసుకున్న పెట్టుబడుల ఒప్పందాలు, నల్గొండ జిల్లాలో అదానీకి చెందిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతులపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. రేవంత్ పరిభాషలో చెప్పాలంటే దోపిడీదారుడైన అదానీతో ఆయన చేసుకున్న ఒప్పందాలు పారదర్శకంగా జరిగాయని ప్రజలు ఎలా నమ్మాలి?అదానీ కంపెనీ నుంచి బొగ్గు కొనుగోళ్లు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రం ఒత్తిడి చేసిన సంగతి తెలిసిందే. కానీ, ఈ ప్రతిపాదనను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యతిరేకించారు. ‘కోల్ ఇండియా మైనింగ్ కంటే సింగరేణి గొప్పగా పనిచేస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించే లక్ష్యంతో సింగరేణిని కాపాడుకుంటాం. టీఎస్‌జెన్‌కో ఆధ్వర్యంలోనే బొగ్గు ఉత్పత్తిని కొనసాగిస్తాం. దేశంలో రూ.3 వేల నుంచి రూ.4 వేలకు టన్ను బొగ్గు లభ్యమౌతున్నప్పుడు అదానీ కంపెనీకి చెందిన ఆస్ట్రేలియా బొగ్గును టన్నుకు రూ.30 వేల నుంచి 40 వేలు వెచ్చించి కొనాల్సిన అవసరం ఏమిటి? అదానీ నుంచి బొగ్గు కొనుగోలు చేయాలంటూ రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి పెంచడంలో ఆంతర్యమేంటి?’ అని 2017లోనే ఆయన ప్రశ్నించారు.అమెరికాలోని హిండెన్‌బర్గ్ సంస్థ 2023లోనే అదానీపై తీవ్ర ఆరోపణలు చేసింది. స్టాక్‌మార్కెట్‌లో అదానీ కంపెనీ షేర్ల విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నదని నివేదికను విడుదల చేసింది. దీంతో స్టాక్ మార్కెట్‌లో అదానీ షేర్ల విలువ ఘోరంగా పతనమైంది. అదానీ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ-జేపీసీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా డిమాండ్ చేశారు. దేశంలో ప్రధాని మోదీ, అదానీ కలిసి దోపిడీకి పాల్పడుతున్నారని రాహుల్ ఆరోపణలు చేస్తున్నారు. కానీ, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అదానీతో వేల కోట్ల రూపాయల ఒప్పందాలు ఎలా చేసుకుంటున్నది? అయితే, దావోస్ వేదికగా అదానీ కంపెనీతో రేవంత్ చేసుకున్న రూ.12,440 కోట్ల ఒప్పందం రాహుల్‌కు తెలియకుండానే జరిగిందా? ఇదిలా ఉంటే.. రామన్నపేటలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి రెడ్ కార్పెట్ పర్చడం, కొడంగల్‌లో సిమెంట్ ఫ్యాక్టరీకి ప్రతిపాదనలపై రేవంత్ ప్రభుత్వ వైఖరేంటో ప్రజలకు స్పష్టతను ఇవ్వాలి.

# ప్రపంచ మేధావి భారతరత్న నవభారత నిర్మాత అంబేద్కర్ 68 వ వర్ధంతి



**సామాజిక చైతన్యం, ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడి కృషిచేసిన విశ్వ రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ( డిసెంబర్ 6 వ తేదీన 68 వ వర్ధంతి సందర్భంగా వ్యాసం)**

ప్రపంచ మేధావి భారతరత్న ఆర్థిక, సామాజిక తత్వ వెత్తా భారతదేశానికి దశ దిశ మార్గదర్శి, నవభారత నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ డిసెంబర్ 6 న 68 వ వర్ధంతి నేడు. అణగారిన కులం నుండి ప్రపంచ స్థాయికి ఎదిగిన మహనీయుడు . మన భారతీయుడు కావడం మనమందరం గర్వించదగ్గ అంశం. విద్యార్థి దశ నుండి మహద్ లోని చౌదరీ చెరువులో నీటి కోసం జరిగిన పోరాటం, కాలారం దేవాలయ ప్రవేశం, మనుస్మృతి దహనం,

రాజ్యాంగ రచన, భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా, బౌద్ధమతం శ్రీకారం వరకు ఆయన ఎన్నో పోరాటాలు ఎన్నో గౌరవాలు, ఎన్నో అవమానాలు భరించి ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి మార్గదర్శకంగా నిలిచిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఇప్పటికీ దేశ విదేశాల్లో పరిపాలకులు అంబేద్కర్ మార్గం ఆలోచన విధానం ఆచరిస్తున్న తరుణమిది. ఏకంగా మొట్టమొదటిసారి ఐక్యరాజ్యసమితి బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజు అయిన 14 ఏప్రిల్ ను %×త్వతీఅఫ్ఇశీఖుశ్రీ ఎెఅశీష్రీవస్త్రవ ఖుఎ% గా ప్రకటించడం, అధికారికంగా ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో నిర్వహించడం , కెనడా ప్రభుత్వం అధికారికంగా జయంతి వర్ధంతి నిర్వహించడానికి నిర్ణయించడం భారతీయులుగా మనమందరం గర్వించదగ్గ అంశం. 1891 న నాటి మధ్యప్రదేశ్ లోని మౌ కంటోన్మెంట్లో బ్రిటిష్ ఆర్మీ లో పనిచేస్తున్న నిమ్న జాతి లోని మహల్ మాల కులానికి చెందిన సుబేదార్ రాంజీ సక్పాల్ , భీమాబాయిలకు 14 వ సంతానంగా బి ఆర్ అంబేద్కర్ జన్మించారు. పాఠశాల ప్రవేశం నుండి కుల వివక్షత పేదరికం తో ఎన్నో రకాల అవమానాలు అసమానతలను భరిస్తూ ముందుకు సాగారు. బాబా సాహెబ్ అంబేద్కర్. 1907 లో మెట్రిక్యులేషన్ పాస్ అయ్యాడు . నాటి బ్రిటీష్ ఈస్ట్ ఇండియా లో ఎస్ ఎస్ సి పాసైన తొలి దళితుడిగా చరిత్ర కు ఏక్కారు దీంతో అంబ వాడలోని మహర్ కులస్తులందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత సంఘసంస్కర్త ఎస్.కె బోలె అధ్యక్షతన సన్మాన సభ ఏర్పాటు చేశారు. సమావేశానికి ప్రముఖ మరాఠీ రచయిత కృష్ణాజి అర్జున్ కిర్లోస్కర్ సమావేశానికి హాజరై అంబేద్కర్ ను అభినందించడంతోపాటు అతడు రచించిన గౌతమ బుద్ధుని జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు .

గౌతమ బుద్ధుని జీవిత చరిత్ర అంబేద్కర్ కు జీవితంలో ఎంతో మార్గదర్శకంగా నిలిచి ఆత్మ స్థైర్యాన్ని నిలిపింది. ముంబైలోని ఎల్ఫిన్స్టన్ కళాశాల చేరి 1912 లో బిఏ పూర్తి చేశారు. 1913లో బరోడా సంస్థానం మహారాజు శయా జీ రావు గైక్వాడ్ ఆర్థిక



సహాయంతో అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో ఏం ఏ చదువుల కోసం చేరాడు . అక్కడినుండి అంబేద్కర్ జీవిత చక్రం పూర్తిగా మారిపోయింది . అక్కడినుండి ఎన్నో రకాల ఆర్థిక ఇబ్బందులు, కుటుంబరమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాత్రింబగళ్ళు లైబ్రరీలో గడిపి అందరికంటే ఎక్కువ పుస్తకాలు చదివిన వ్యక్తిగా ప్రపంచ మేధావుల్లో ఐదవ స్థానానికి ఎగబాకిన నాయకుడిగా ఎదిగారు . దేశానికి స్వతంత్రం తో పాటు ఈ దేశంలో ఉన్న నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ మను ధర్మ శాస్త్ర చాతుర్వర్ణ వ్యవస్థ రూపుమాపాలని అనేక హోదాలో పోరాటాలు చేశారు. భారతదేశ స్థితిగతుల పైన ఆయన ఎంఏలో తీసిస్ కోసం సమర్పించిన “ది ప్రాబ్లం ఆఫ్ రూపీ “ అనే గ్రంధానికి కొలంబ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. విదేశాల్లో చదువుతూ డాక్టరేట్ పొందిన తొలి భారతీయుడుగా నమోదైన వ్యక్తి అంబేద్కర్. చదువుల నుండి తిరిగి భారతదేశానికి వచ్చిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో సామాజిక ఉద్యమాలలో పాల్గొన్నారు. ప్రధానంగా 1928 లో భారతదేశ స్థితిగతుల పైన పరిపాలనలో నూతనంగా తీసుకురవలసిన మార్పులు చేర్పుల పైన అధ్యయం చేయడానికి బ్రిటిష్ వారు సైమన్ కమిషన్ ఏర్పాటు చేశారు. సైమన్ కమిషన్ ముంబై పర్యటించిన సందర్భంగా అంబేద్కర్ సైమను కలిసి భారతదేశంలో అణగారిన వర్గాలు ఆదివాసులు నిన్న జాతి ప్రజలు ఎదుర్కొంటున్న అంటరానితనం కులం వివక్షత పైన విముక్తి కావాలని దానికి ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యల పైన మెమోరం సమర్పించారు. అందులో ప్రధానంగా వివక్షతకు గురైతున్న నిమ్న జాతులు అనగారిన వర్గాల వారికి విద్యా, వైద్య, రాజకీయ, రంగాలలో ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని ఆయన కోరారు. ఆ తర్వాత 1931. 1932 లండన్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో నిమ్న జాతుల ప్రతినిధిగా వెళ్లిన అంబేద్కర్ తాను సైమన్ కమిషన్ ఇచ్చినటువంటి విజ్ఞాపన అంశాల పైన చర్చించి ప్రత్యేక సదుపాయాలు కావాలని డిమాండ్ చేశారు. సమావేశాల అనంతరం కమ్యూనల్ అవార్డుగా ప్రత్యేక వసతులైన రిజర్వేషన్ల ఆమోదిస్తూ ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటన వచ్చేసింది. నాటినుండి భారతదేశంలో అణ గారినవర్గాలు నిమ్న వర్గాలు ఆదివాసీలకు రిజర్వేషన్లు ప్రారంభమైనాయి. మరోవైపు మహద్ లోని చౌదరి చెరువులో పేద వర్గాలైన నిమ్న జాతుల వారు నీ రు తీసుకోవద్దని నీటిని తాగితే నిమ్న జాతి వారు శిలలు అయిపోతారని అగ్రవర్ణాల ప్రచారం చేసుకోవడంతో వివాదం ప్రారంభమైంది. విషయం తెలుసుకున్న అంబేద్కర్ 1927 మార్చ్ 20 న చౌదర్ చేదులో దిగి నీరు తాగారు ఈ సందర్భంగా వివాదం చెలరేగింది.

తర్వాత దేశంలో అనగారిన వర్గాల కోసం పనిచేస్తున్న చేసిన జ్యోతిబాపూలే ఆలోచన మేరకు సంఘసంస్కర్తలతో కలిసి ఆయన కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. మరోవైపు బహిష్కృతభారత్ అనే మరాఠీ పత్రిక నడిపిస్తూ అణగారిన వర్గాలను చైతన్యం చేయడానికి కృషి చేశారు. షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి ముంబైలో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి శాసనసభ్యులు ఎంపికైనారు కార్మికుల కోసం ఆయన లేని సేవలు అందించారు. బ్రిటిష్ ప్రభుత్వం 1942లో వైస్రాయ్ కౌన్సిల్ లో కార్మిక విభాగం మంత్రిగా నియమించింది. దీంతో ఆయన కార్మికుల పక్షాన నిలిచి వారి పనిగంటలు తగ్గించడంతోపాటు, కార్మిక సంఘాల ఏర్పాటు చేయటం, వేజ్ బోర్డు ఏర్పాటు చేయడం, బోనస్ లో ఇవ్వడం, కార్మికుల కోసం వైద్యం విద్య సౌకరి ఏర్పాటు చేయటం. మహిళల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయడం. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టారు. స్వతంత్ర అనంతరం జవహర్ లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో ఏర్పడిన కేంద్ర ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా దానితోపాటు రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ గా నియమించబడ్డారు. రెండు సంవత్సరాల 11 నెలలు కష్టపడి రాజ్యాంగ రచన చేసి నవ భారతాన్ని నిర్మించి వ్యక్తి స్వేచ్ఛకు గౌరవిస్తూ వన్ ఓట్ వన్ వ్యాల్యూ అనే స్వేచ్ఛ కల్పించి అందరికీ ప్రాథమిక హక్కులు సమానంగా ఉండాలని రచన చేసిన మహానుభావుడు అంబేద్కర్. దేశంలో పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు ఉండాలని వాదించిన మహిళా పక్షపాతి ఆయన, న్యాయశాఖ మంత్రిగా ప్రత్యేకంగా మహిళల కోసం హక్కులు కల్పిస్తూ రూపొందించిన హిందూ కోడ్ బిల్లు పార్లమెంట్లో పూర్తిస్థాయిలో ఆమోదం పొందకపోవడంతో మనస్థాపానికి గురైన అంబేద్కర్ 10 అక్టోబర్ 1952 లోనే న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

బౌద్ధమత స్వీకారం

కుల వల్ల నిన్న జాతి వారు, అణవారిన వర్గాలు, ఆదివాసులు ఎదుర్కొంటున్న వివక్షత వల్ల తాను హిందూమతంలో ఉండనని 1931 లో కారారం దేవాలయ ప్రవేశం సమయంలో జరిగిన గొడవల సందర్భంగా హిందూ మతం వదిలేసినట్లు ప్రకటించారు. కొంతకాలం అనారోగ్యంతో బాధపడిన ఆయన 1956 అక్టోబర్ 14 న నాగపూర్ లో 5 లక్షల మంది తో కలిసి ఆయన బౌద్ధమతం స్వీకరించారు. అప్పటికి అనారోగ్యంతో బాధపడుతున్నా ఆయన 1956 డిసెంబర్ 6 న ఢిల్లీలో ఆయన అధికార నివాసంలో తుది శ్వాస వదిలారు. ఏడో తారీఖున ముంబైలో ప్రజల సందర్శనార్థం ఆయన నివాసమైన రాజ గృహం లో ఉంచి డిసెంబర్ 8 న ముంబైలోని చైతన్య భూమిలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఆనాటి అధికార పక్ష నాయకులు ప్రధానమంత్రి జవ హర్ లాల్ నెహ్రూ దేశ ప్రజలు పెద్ద ఎత్తున హాజరైనారు.

అంబేద్కర్ నడిపిన పత్రికలు

దేశంలో సామాజిక చైతన్యం కోసం ఆయన పత్రికలు నడిపారు ముందుగా 1920 లో ముఖ్ నాయక్ , బహిష్కృత భారత్ , సమతా, జనతా , పీపుల్స్ హెరాల్డ్ , ప్రభుత్వ భారత్ పక్ష పత్రికలను ఆయన నడిపించారు

**ఆయన రచించిన గ్రంధాలు**

సమాజ చైతన్యంలో భాగంగా దేశంలో ఆర్థిక సామాజిక రాజకీయ కుల మత జాతి వివక్షతలపైన అనేక రకాల పుస్తకాలను ఆయన రాశారు ఆయన రాసి ముదిరించనివి కూడా ఇంకా ఉన్నాయని చరిత్రకారులు తెలుపుతున్నారు. ఎనీషియంట్ ఇండియన్ కామర్స్, భారతదేశంలో కులాల పుట్టుక వాటి చరిత్ర , ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటిష్ ఇండియా, ది ప్రాబ్లం ఆఫ్ ఎ రూపీ , ఫైనాన్షియల్ హిస్టరీ ఆఫ్ బ్రిటిష్ ఇండియా, థాట్స్ ఆన్ పాకిస్తాన్ తో పాటు 27 గ్రంథాలు రాశారు. ప్రతి ఒక్క పుస్తకం సమాజ హితానికి మార్గదర్శక నిలిచాయి. ప్రాథమిక విద్య కోసం సతార హైస్కూల్లో చేరిన నాటీ నుండి చివరి వరకు ఆయన హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం దేశంలోని అట్టడుగు వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేశారు. విద్య అవకాశం పోషించడం కోసం ఆయన హాస్టల్లో పాఠశాలలు కళాశాలలో కూడా ఏర్పాటు చేశారు. ఔరంగాబాద్ లో నిర్మించిన మిలింద్ విశ్వవిద్యాలయానికి హైదరాబాద్ నిజాం ప్రభుత్వం నాటీ రోజుల్లో కోటి రూపాయలు ఆర్థిక సాయం చేసింది. ఆయన రాసిన ప్రాబ్లం ఆఫ్ రూపీ గ్రంథం ఆధారంగా భారతదేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థ ఆర్బిఐ ఏర్పడింది . భారతదేశంలో నదులను అనుసంధానం చేయాలని, ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఆయన కష్టపడి రాసిన రాజ్యాంగం నవభారత నిర్మాణానికి తోడుపడడంతోపాటు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచింది. అంబేద్కర్ జీవిత పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి , అంబేద్కర్ విద్య చైతన్యం మరో ప్రపంచానికి నాంది , అంబేద్కర్ రాజకీయ ప్రస్థానం ఆత్మగౌరవ సామాజిక పోరాటానికి నిదర్శనం

**- ఆస శ్రీరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**9440037196**

# కల్తీకి అడ్డుకట్ట వేయలేమా?

మనిషి సంపాదన యావలో పడి ఆరోగ్యం మీద దృష్టిపెట్టడం లేదు. ఇంట్లో వంట చేసుకొని తినే సమయం లేక, హొటల్ తిండికి అలవాటు పడుతున్నాడు. ఇప్పుడు యాప్‌ల ద్వారా ఆహారం ఆర్డర్ చేయడం సర్వసాధారణమైపోయింది. ఘుమఘుమలాడే వాసన, ఆకర్షణీయమైన రంగులను చూసి జిహ్వా చాపల్యం కోసం మనిషి హొటళ్లకు క్యూ కడుతున్నాడు. డబ్బులు పెట్టి మరీ అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నాడు.

ప్రజల బలహీనతలను హొటల్ యాజమా న్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి. లాభాపేక్షనే లక్ష్యంగా వినియోగదారుల ఆరోగ్యంతో ఆటలాడుతున్నాయి. ఎక్కువసార్లు కాచిన నూనె, గడువు ముగిసిన ఆహార మసాలాలు, పాడైపోయిన పదార్థాలను వాడుతూ వినియోగదారుల ఆరోగ్యాన్ని పీల్చి పిప్పిచేస్తున్నాయి. అంతేకాదు, వంట గదుల్లో అపరిశుభ్రత, కల్తీ పదార్థాల



వాడ కం వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.

ఇటీవల రాష్ట్ర ఆహార భద్రత విభాగం అధి కారులు చేసిన తనిఖీల్లో హొటళ్లలో జరుగుతున్న తతంగమంతా బట్టబయలైంది. గత 20 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా 67 చోట్ల తనిఖీలు నిర్వహించారు. అయితే హొటల్ యాజమాన్యా లు అనేక చోట్ల నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్టు తేలడం గమనార్హం. రోడ్డు పక్కన ఉండే చిన్నచిన్న ఫుడ్ సెంటర్ల నుంచి మొదలుకొని స్టార్ హొటళ్ల వరకు ఇదే పరిస్థితి ఉండటంతో ప్రజల్లో భయాందోళనలు కలుగుతున్నాయి. రుచి సంగతి పక్కన పెడితే.. శుచి, శుభ్రత, నాణ్యత మచ్చుకైనా కానరాకపోవడం శోచనీయం.

ప్రజల జీవనశైలి, ఆహారపుటలవాట్ల కారణంగా ఇప్పటికే అనేక వ్యాధులు సంక్రమిస్తున్నాయి. జంక్, ఫాస్ట్‌ఫుడ్స్‌కు అలవాటు పడటం, వ్యాయామం చేయకపోవడం, కల్తీల వల్ల అనారోగ్యాల బారిన పడుతున్నారు. వీటి కారణంగానే సుమారు 56 శాతం వ్యాధులు సంక్రమిస్తున్నాయని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్‌ఐఎన్ ) చెప్తున్నది. మంచి ఆరోగ్యం కోసం ఏం తినాలి? ఎప్పుడు తినాలి? వంటి అంశాలను ఎన్‌ఐఎన్ ఇటీవల ప్రకటించింది. పోషకాహారంతో బీపీ, షుగర్, హృద్రోగం తదితర ముప్పులను తగ్గించుకోవచ్చని తెలిపింది. ఉప్పు, చక్కెర ఎక్కువగా ఉండే అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ (చిప్స్, బర్గర్లు, పిజ్జా, కూల్‌డ్రింక్)ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

అయితే ప్రజలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ కల్తీల బారినపడకుండా మాత్రం తప్పించుకోలేకపోతున్నారు. అటు ప్రభుత్వం పట్టించుకోకపోవడం, ఇటు అధికారులు సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తుండటంతో కల్తీ వ్యాపారానికి అడ్డు లేకుండా పోయింది. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో హొటల్ యాజమాన్యాలు ఇష్టారీతి న వ్యవహరిస్తున్నారు. ఇలాంటి హొటళ్లలో తిం టూ ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. కాబట్టి హొటల్ శుచి, శుభ్రతలపై, నాణ్యతా ప్రమాణాలపై ప్రజల్లో అవగాహన తీసుకురావా ల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అట్లాగే హొటళ్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించని వ్యాపారులపై కొరడా ఝుళిపించాలి.

## ఆదివారం తులసి పూజ చేయకూడదా.. నెలలో ఈ రెండు రోజులే నియమం ఎందుకు

**భక్తి**





తులసిని హిందూమతంలో అత్యంత పవిత్రమైన మొక్కగా పిలుస్తారు. ఇది దాదాపు ప్రతి హిందూ నివాసంలో కనిపిస్తుంది. ఈ మొక్కను పూజించే ఇంట సాక్షాత్తూ లక్ష్మీ దేవి నివాసం ఉంటుందని నమ్ముతారు. తులసిని పూజిస్తే దేవీ అనుగ్రహంతో పాటు విష్ణు మూర్తి అనుగ్రహం కూడా వారిపై ప్రసరింపజేస్తుందని విశ్వాసం. తులసి మన శరీరంలోని సమస్త అనారోగ్యాలను నయం చేయగల శక్తిని కలిగి ఉందని చెప్తారు. ఇందులో ఉండే ఔషధీయ గుణాలకు ఆయుర్వేదంలోనూ ఎంతో ప్రాముఖ్యం ఉంది. అలాగే వాస్తు శాస్త్రంలో కూడా ఈ మొక్కకు విశేష ప్రాధాన్యతను ఇచ్చారు.

**ఆదివారమే ఎందుకు?**

శాస్త్రానుసారం ఇంట్లో తులసి మొక్కను నాటడం, ప్రతిరోజూ నీళ్లు పోయడం పూర్వకాలం నుంచి వస్తున్నదే. అయితే, కొన్ని రోజులు మాత్రం తులసి మొక్కకు నీళ్లు పోయడం నిషేధించబడింది. ఆదివారం, ఏకాదశి రోజుల్లో ఎట్టిపరిస్థితుల్లో ఈ మొక్కను తాకరాదని కనీసం పూజకోసమైనా నీరుపోయరాదని చెప్తారు. అలా చేస్తే ఆ ఇంట తులసి వాడిపోతుందని నమ్ముతారు.

**ఇంట్లోకి ప్రతికూల శక్తులు..**

హిందూ ప్రజలు తులసి మొక్కను అన్ని రకాల మతపరమైన, శుభకార్యాలలో ఉపయోగిస్తారు. తులసి మొక్కకు ప్రతిరోజూ నీరు పోయడం చాలా ప్రయోజనాలను ఇస్తుందని నమ్ముతారు. అయితే, ఆదివారం వీటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, తులసి దేవి ఆదివారం నాడు శ్రీమహావిష్ణువు కోసం ఉపవాసం ఉంటుందని, ఈ రోజున ఆమెకు నీటిని సమర్పిస్తే, ఆమె ఉపవాసం భంగం అవుతుందని నమ్ముతారు. ఆదివారం నాడు తులసి మొక్కకు నీటిని సమర్పిస్తే, ప్రతికూల శక్తులు మీ ఇంట్లో ఉంటాయని కూడా నమ్ముతారు. దీని కారణంగా, మీరు జీవితంలో కొన్ని ఇబ్బందులను ఎదుర్కోవచ్చు. లక్ష్మీ దేవి కూడా కోపంగా ఉంటుందట.

**ఏకాదశి నియమం ఎందుకు..**

మత విశ్వాసాల ప్రకారం, తులసి దేవి ఏకాదశి నాడు విష్ణు స్వరూపమైన శాలిగ్రామాన్ని వివాహం చేసుకున్నట్లు చెబుతారు. నిజానికి వీరిద్దరూ దేవ్ ఉథాని ఏకాదశి నాడు అన్ని ఆచార వ్యవహారాలతో వివాహం చేసుకున్నారు. ఈ రోజున కూడా తులసీ దేవీ ఉపవాస వ్రతాన్ని ఆచరిస్తుందని చెప్తారు. దేవి దీక్షకు భంగం కలిగించకుండా ఏకాదశి నియమాన్ని పాటిస్తుంటారు.

## జ్వరం వస్తే ఇవి తినండి!




చలికాలంలో వాతావరణ మార్పుల వల్ల శరీరం బలహీనంగా మారుతుంది. ఇదే సమయంలో హానికారక వైరస్‌లు, బ్యాక్టీరియాలు శరీరంలోకి చేరుతుంటాయి. ఫలితంగా తరచూ జ్వరం వస్తూ ఉంటుంది. దీని నుంచి ఉపశమనం పొందాలంటే మంచి పోషకాహారం తీసుకోవాలి. జ్వర తీవ్రతను తగ్గించి శరీరానికి శక్తిని అందించే ఆహారం గురించి తెలుసుకుందాం.అల్లం, వెల్లుల్లి, ఉసిరి,

**పాలకూర:** పాలకూరలో ఎ, సి, ఇ విటమిన్లతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. పాలకూరను తరచూ తినడం వల్ల రక్తంలో తెల్ల రక్త కణాల పనితీరు మెరుగవుతుంది. తెల్ల రక్త కణాలు శరీరంలోని వ్యాధికారక క్రిములతో పోరాడి వాటిని నాశనం చేస్తాయి. ఉసిరిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అందులోని సి విటమిన్ రోగనిరోధక శక్తిని పెంచి ఇన్‌ఫ్లమేషన్ సమస్యలను నివారిస్తుంది. అల్లం, వెల్లుల్లిలో యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అధికంగా ఉంటాయి. చలికాలంలో తరచూ అల్లం టీ తాగడం వల్ల శ్వాసకోశ వ్యాధుల కారణంగా వచ్చే జ్వరం తగ్గుతుంది. వెల్లుల్లిలో అల్లిసిన్, సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి. వెల్లుల్లి చారు, వెల్లుల్లి కారం లాంటివి ఆహారంలో చేర్చుకుంటే జ్వర తీవ్రత, నీరసం తగ్గుతాయి.పసుపు, తులసి: ఈ రెంటిలో యాంటీ మైక్రోబయల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి జ్వర తీవ్రతను వెంటనే తగ్గిస్తాయి. ఒక గ్లాసు వేడి పాలలో చిటికెడు పసుపు కలుపుకుని తాగితే మంచి ఫలితం కనిపిస్తుంది. ఒక గ్లాసు నీళ్లలో ఆరు తులసి ఆకులు వేసి అయిదు నిమిషాలు మరిగించాలి.

# బొట్టు పెట్టుకోవడం వల్ల ఇన్ని ప్రయోజనాలున్నాయా..







రోజులు మారుతున్న కొద్దీ మనుషుల్లో కూడా మార్పులు సహజమయ్యాయి. మోడ్రన్ డ్రెస్సులు వేసుకోవడంతోపాటు, మోడ్రన్ గా కనిపించాలని బొట్టు పెట్టుకోవడం కూడా పూర్తిగా మానేశారు. కొంతమంది పెళ్లయిన, పెళ్లి కాకపోయినా బొట్టు అందంగా ఉండదని పెట్టుకోవడం మానేస్తున్నారు. కానీ, హిందూ సనాతన ధర్మంలో బొట్టుకు ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. బొట్టు పెట్టుకోవడం వెనుక ఎన్నో శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. అయితే, బొట్టు ఎందుకు పెట్టుకోవాలి? బొట్టు యొక్క ప్రాధాన్యత ఏంటి? అనే విషయాలను ఈ కథనంలో తెలుసుకుందాం..

ఆజ్ఞా చక్రం..బొట్టును రెండు కనుల బొమ్మల మధ్యలో పెట్టుకోవాలి. ఈ

రెండు కన్నుల మధ్య స్థలాన్ని ఆజ్ఞా చక్రం అని అంటారు. ఇది మానవ శరీరంలో ఆరవ, అత్యంత శక్తివంతమైన చక్రం అని చెబుతారు. ఇది తల, మెదడు, కళ్ళు, పీనియల్ గ్రంధి, పిట్యూటరీ గ్రంధిని కలిగి ఉంటుంది.

గౌరవాన్ని పొందుతారు..

బొట్టు పెట్టుకోవడం వల్ల మనిషిలో భక్తి, ముక్తి పొందేందుకు సహాయపడుతుంది. బొట్టు పెట్టుకున్న వారిని ఎదుటివారు చూసినప్పుడు వారు పవిత్రంగా కనిపిస్తారు. అలాగే ఎదుటి వారి నుంచి గౌరవాన్ని కూడా పొందుతారు. అంతేకాదు బొట్టు పెట్టుకోవడం వల్ల శరీరం కూడా చల్లగా ఉంటుంది. బొట్టు మనలోని ఏకాగ్రతను పెంచి మెదడుని చురుగా పనిచేసేందుకు దోహదపడుతుంది.సంతానం..

బొట్టు మహిళలే కాదు పురుషులు కూడా ధరించాలి. ఆడవారు బొట్టు పెట్టుకోవడం వల్ల సంతానం కూడా వెంటనే కలిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని శాస్త్రాలు చెబుతున్నాయి. తలనొప్పిని కూడా తగ్గించే సామర్థ్యం బొట్టులో ఉంది. అంతేకాకుండా, బొట్టు జ్ఞాపక శక్తిని పెంచి, ఆలోచన శక్తి విధానంను కూడా పెంపొందేలా చేస్తోంది.

ప్లాస్టిక్ బొట్టు హానికరం..

హానికరమైన ప్లాస్టిక్ బొట్టులు పెట్టుకోవడం మంచిది కాదు. ప్లాస్టిక్ బొట్టు చర్మానికి హానికరమే కాకుండా దానివల్ల కలిగే ఎలాంటి ప్రయోజనాలు ఉండవు. బొట్టు పెట్టుకోవడం చాలా ప్రధానమైన అంశం అని.. దీనికంటూ ఒక ప్రత్యేకత బొట్టు వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని శాస్త్రాల్లో చెప్పబడుతోంది.

## శ్రేష్ఠ మైన ముద్ర



ప్రమాదం ముందస్తుగా హెచ్చరించదు, రోగం కూడా వస్తున్నానని చెప్పి రాదు. మెల్లగా శరీరంలోకి ప్రవేశించి తన పని తాను చేసుకుంటూ ప్రాణాలు హరించే వ్యాధుల్లో జాండిస్ (కామెర్లు) ఒకటి. ఆ వ్యాధి వచ్చిందో, లేదో తెలుసుకోవాలంటే రక్త, మూత్ర పరీక్షలు తప్పనిసరి. అయితే గువాహాటి ఐఐటీలో చదువుతున్న శ్రేష' కేవలం బొటన వేలి ముద్రతో ఆ రోగాన్ని నిర్ధారణ చేసే యంత్రాన్ని కనిపెట్టింది. ఎంతోమంది కామెర్లతో మరణిస్తున్నారు. ఆ వ్యాధి వచ్చిందో, లేదో కూడా రోగికి తెలియదు. ఒకవేళ సందేహం వచ్చి ఆ వ్యాధి వచ్చినట్లునిర్ధారణ చేసుకోవాలంటే.. రక్త పరీక్ష చేయాల్సి ఉంటుంది. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించిన ఈ టెక్‌యుగంలో కూడా ఇలా జరగడం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)–గువాహాటిలో చదువుతున్న శ్రేష' బసును ఆలోచింపజేసింది. ఆ ఆలోచనే ఓ పరికరం కనుగొనేందుకు బీజం వేసింది. అలా శ్రేష', ప్రొఫెసర్ అరుణ్ చటోపాధ్యాయ సారథ్యంలో హైపర్ బైలిరూబినేమియాపై అధ్యయనం చేసింది. చివరకు వేలిముద్రల ఆధారంగా కామెర్ల వ్యాధిని నిర్ధారణ చేసే సరికొత్త పరికరాన్ని రూపొందించింది.

**ఇలా చేస్తారు?**

గోల్డ్ నానో క్లస్టర్స్, కాపర్ సలేాేట్‌లను ఉపయోగించి ఈ పరీక్షను నిర్ధారించవచ్చు. ఆ పరికరం ఫిల్మ్ రూపంలో ఉంటుంది. ఒక చుక్క కాపర్ అయాన్‌ను ఫిల్మ్‌పై ఉంచుతారు. వ్యక్తి బొటను వేలును ఈ పరికరంపై కాసేపు ప్రెస్ చేసి ఉంచితే చాలు జాండిస్ ఉందో, లేదో తెలుసుకోవచ్చు.

**పేదలకు చాలా ఉపయోగకరం**

'ఈ పరికరాన్ని ఎక్కడికంటే అక్కడకు తీసుకెళ్లొచ్చు. అంతేకాదు ఈ పరీక్షలకు అయ్యే ఖర్చు కూడా చాలా తక్కువ. ఎంతోమంది పేదలకు, మారుమూల గ్రామీణులకు ఇది చక్కగా ఉపయోగపడుతుంది. ఈ పరీక్షతో జాండిస్ వ్యా??ధి ఉందో, లేదో తెలుసుకోవచ్చు. రక్తపరీక్షతో దాన్ని నిర్ధారణ చేసుకోవచ్చు. నా వంతుగా రాబోయే రోజుల్లో వైద్యరంగంలో మరిన్ని ఆవిష్కరణలు చేస్తాను. ఏదీ చేసినా సామాన్యులకు అందుబాటులో ఉండేలా, అతి తక్కువ ధరలో చికిత్స చేయించుకునేలా చేస్తాను' అని అంటోంది శ్రేష'.

వ్యాధిని ఎలా కనుక్కుంటారంటే... చర్మం, స్వేదం, శ్వాసల ద్వారా మనిషి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయొచ్చు. అదే జాండిస్ వచ్చిన వ్యక్తిలో అయితే బైలిరూబిన్ చర్మంపై భాగంలో వచ్చి చేరుతుంది. మరి బైలిరూబిన్ అధిక శాతంలో ఉన్నట్లు ఎలా తెలుస్తుంది. అంటే.. దానికోసం గోల్డ్ నానో క్లస్టర్స్ ఉపయోగిస్తారు. ఇవి అతినీలలోహిత కాంతిలో పసుపు రంగును ప్రకాశవంతంగా చూపిస్తుంది. ఈ క్లస్టర్స్‌పై కాపర్ సలేాేట్ ఉంచితే ఆ పసుపు కాంతి ప్రకాశం పూర్తిగా తగ్గిపోతుంది. అదే సమయంలో బైలిరూబిన్, కాపర్‌తో చర్య పొందుతుంది. ఎప్పుడైతే చర్మంపై చేరిన బైలిరూబిన్, కాపర్ అయాన్లతో కలుస్తుందో.. రసాయనికచర్య జరిగినప్పుడు ఆ పసుపు రంగు కాంతి మళ్లీ వెలుగుతో ప్రకాశిస్తుంది. ఇలా కామెర్లు వచ్చినట్టు నిర్ధారణ చేసుకోవచ్చు.

అప్పుడే పుట్టిన పసిపిల్లలతో పాటు, ఏ వయసు వారికైనా జాండిస్ వ్యాధి వస్తుంది. రక్తంలో బైలి రూబిన్ శాతం పెరిగితే ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది. ఈ వ్యాధి వచ్చిన వాళ్లలో కళ్ళల్లోని శ్వేతపటలం, మూత్రం, శరీరం కాస్త పసుపు రంగులోకి మారతాయి. హైపర్ బైలిరూబినేమియా అని కూడా దీన్ని పిలుస్తారు. పెద్ద వారి రక్తంలో బైలిరూబిన్ శాతం 12 పీపీఎమ్(పార్ట్స్ పర్ మిలియన్) దాటితే జాండిసగా చెబుతారు.

## పట్టులాంటి జుట్టుకి బేబీ ఆయిల్...



పిల్లల ఒంటికి రాసే బేబీఆయిల్ తెలుసుగా.. దాన్ని మనమూ వాడుకోవచ్చు. ఎలాగంటే..

కాలం ఏదయినా చర్మం తేమగా ఉంటేనే బాగుంటుంది. అందుకే స్నానం చేసిన తర్వాత చర్మం తడిపొడిగా ఉన్నప్పుడు కొద్దిగా ఈ నూనె రాసుకోండి.

లి ముఖానికి వేసుకున్న మేకప్‌ని ఈ నూనెతో తొలగించొచ్చు. ముందుగా ముఖానికి ఈ నూనె కొద్దిగా రాసుకుని మ ృదువుగా మర్దన చేయాలి. రెండుమూడు నిమిషాలయ్యాక కడిగేసుకుంటే చాలు. అలంకరణ పూర్తిగా తొలగిపోతుంది.

చేతులూ, కాళ్లపై అవాంఛిత రోమాలు తొలగించుకున్నాక.. చర్మం బరకగా మారొచ్చు. అలాంటప్పుడు ఆ నూనెలో కాగితం తువాలు ముంచి కాళ్లు, చేతుల్ని తుడుచుకుని చూడండి.

నల్లని వలయాల సమస్య ఇబ్బంది పెడుతున్నప్పుడు.. కొద్దిగా ఈ నూనె తీసుకుని రాసుకుని నెమ్మదిగా మర్దన చేయండి. ఇలా రోజూ చేస్తుంటే ఫలితం ఉంటుంది.

చెంచా బేబీ ఆయిల్, అరచెంచా చక్కెర, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి పెదవులకు రాసుకోవాలి. ఇలా ప్రతిరోజూ పడుకునే ముందు చేస్తే పెదవులు మ ృదువుగా, అందంగా తయారవుతాయి. పై మిశ్రమాన్ని మోచేతులకు ఉండే నలుపుదనం తగ్గించడానికి ఉపయోగించుకోవచ్చు.

జుట్టు ఎండిపోయి, నిర్జీవంగా కనిపిస్తున్నప్పుడు.. కొద్దిగా నూనెను కుదుళ్లనుంచీ పట్టించండి. అరగంట తరవాత తలస్నానం చేస్తే చాలు. జుట్టు పట్టులా మారుతుంది.

గోళ్లు పగిలినట్లు కనిపిస్తుంటాయి కొన్నిసార్లు. ఇలాంటప్పుడు గోళ్లకు ఈ నూనె పట్టించి నెమ్మదిగా మర్దన చేయాలి. ఇలా రెండురోజులకోసారి చేస్తుంటే.. ఫలితం కనిపిస్తుంది.

## ఎండ తాపానికి పుదీనా ఐస్



ఎండ తాపాన్ని దూరం చేసి శరీరాన్ని చల్లగా ఉంచే పదార్థాల్లో పుదీనా కూడా ఉంటుంది. అందుకే దీన్ని ఈ కాలంలో ఎక్కువగా వాడుతుంటాం. అసలు ఇది ఎలా మేలుచేస్తుందంటే..

ఈ కాలంలో బయట ఆహారం పడనప్పుడూ... మసాలా పదార్థాలు ఎక్కువగా తీసుకున్నప్పుడు పొట్ట ఉబ్బరంగా ఉంటుంది. అరుగుదల తగ్గుతుంది. అలాంటప్పుడు గ్లాసు నీళ్లలో కొన్ని పుదీనా ఆకులు వేసి మరగించి తీసుకోవాలి. రుచిగా ఉండాలంటే కాస్త తేనె వేసుకుంటే చాలు. ఇలా తీసుకున్నప్పుడు పుదీనాలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు జీర?వ్యవస్థలో మేలుచేసే ఎంజైములను విడుదల చేస్తాయి. ఇవి అరుగుదలకు చక్కగా ఉపయోగపడుతాయి.

ఎండలు మండుతున్నప్పుడు నీళ్లు ఎక్కువగా తాగాలి. లేదంటే డీహైడ్రేషన్ ఇబ్బంది పెడుతుంది. అలానే శరీరంలో వ్యర్థాలు చేరిపోయి రకరకాల సమస్యలూ ఎదురవుతాయి. వాటిని దూరం చేసుకోవాలంటే పుదీనాతో ఇలా చేసి చూడండి. ఓ సీసాలో నీళ్లు తీసుకుని అందులో కొన్ని కీరదోస ముక్కలు, రెండు చక్రాల్లా తరిగిన నిమ్మ ముక్కలు, నాలుగు పుదీనా ఆకులు వేసి రాత్రిపూట ఉంచాలి. మర్నాడు ఈ నీళ్లను తాగుతూ ఉంటే డీహైడ్రేషన్ ఇబ్బంది పెట్టదు. శరీరానికి హాయిగా ఉంటుంది. వ్యర్థాలూ బయటకు వెళ్లిపోతాయి. బరువు తగ్గాలనుకునేవారికి ఈ పానీయం ఉపయోగపడుతుంది.

లి వేసవిలో బయటకు వెళితే వడదెబ్బ తగలడం, నీరసం, అలసట సహజంగానే ఎదురవుతాయి. అలాంటప్పుడు పుదీనా నీళ్లు తాగితే చాలా మంచిది. నీళ్ల కుండలో కొన్ని ఆకులు వేసుకోవచ్చు. లేదంటే ఐసు ట్రేల్లో కాసిని నీళ్లు పోసి పుదీనా రసం వేసి డీప్ ఫ్రిజ్‌లో పెట్టాలి. ఐసు ముక్కలుగా మారాక వీటిని మంచి నీళ్లు తాగుతున్నప్పుడల్లా గ్లాసులో వేసుకుని తీసుకుంటే పుదీనా పానీయం తాగినట్టు ఉంటుంది. పిల్లలకు ఇలా ఇస్తే ఇష్టంగా తాగుతారు. వేసవి తాపమూ దూరమవుతుంది.

# నాడిలో ఆరోగ్యం!



విశ్రాంతిగా కూచున్నారా? అయితే ఒకసారి మణికట్టు దగ్గర వేళ్లతో అదిమి నాడిని పరీక్షించుకోండి. ఇప్పుడెందుకని అనుకోకండి. విశ్రాంతి సమయంలో గుండె వేగాన్ని బట్టి మన ఆరోగ్యస్థితిని, మున్ముందు తలెత్తే సమస్యలను అంచనా వేయొచ్చు మరి.

ఆరోగ్యస్థితిని అంచనా వేసే మార్గాల్లో నాడి చూసుకోవటం చాలా తేలికైంది. సమర్థవంతమైంది కూడా. కేవలం 30 సెకండ్లలోనే మన గుండె కండరం పనితీరును ఎంతో కొంత తెలుసుకునే వీలుంటుంది. మణికట్టు వద్ద బొటనవేలు కిందిభాగంలో గానీ మెడకు ఒక పక్కన గానీ రెండు వేళ్లతో ఒకింత గట్టిగా అదిమిపడితే ఎవరికి వారు నాడి కొట్టుకోవటాన్ని గమనించొచ్చు. విశ్రాంతిగా ఉన్నప్పుడు 30 సెకండ్ల సమయంలో ఎన్నిసార్లు నాడి కొట్టుకుంటుందో లెక్కించి, దాన్ని రెట్టింపు చేస్తే ఒక నిమిషానికి గుండె కొట్టుకునే వేగాన్ని తెలుసుకోవచ్చు. విశ్రాంతి సమయంలో గుండె వేగం ఎంత తక్కువగా ఉంటే శారీరక సామర్థ్యం అంత బాగుందని అర్థం. ఇలాంటివారికి గుండెపోటు వంటి జబ్బుల ముప్పు తక్కువ. అదే విశ్రాంతి సమయంలో గుండె వేగం ఎక్కువగా ఉంటున్నకొద్దీ గుండె సమస్యల ముప్పూ పెరుగుతూ వస్తుందని పరిశోధకులు చెబుతున్నారు.

**ఎన్నిసార్లు కొట్టుకోవాలి?**

పెద్దవాళ్లు విశ్రాంతిగా ఉన్నప్పుడు సాధారణంగా నిమిషానికి 60–100 సార్లు గుండె కొట్టుకుంటుంది. కానీ అంతకన్నా తక్కువగా.. 50–70 సార్లు కొట్టుకోవటమే ఉత్తమమని వైద్యులు చెబుతున్నారు. గుండె వేగం ఎక్కువగా గలవారిలో శారీరక సామర్థ్యం తక్కువగానూ.. రక్తపోటు, బరువు, రక్తంలో ప్రసరించే కొవ్వుల స్థాయులు ఎక్కువగా ఉంటున్నట్టు పరిశోధకులు గుర్తించారు. వీరికి అకాల మరణం ముప్పు పెరుగుతున్నట్టూ తేలింది. ముఖ్యంగా విశ్రాంతి సమయంలో నిమిషానికి 81–90 సార్లు నాడి కొట్టుకునేవారిలో తీవ్రమైన గుండెపోటు ముప్పు రెట్టింపు అవుతున్నట్టు బయటపడింది. ఇక 90 కన్నా ఎక్కువసార్లు గుండె కొట్టుకునేవారిలో ఈ ముప్పు మూడింతలు అధికంగా ఉంటుండటం గమనార్హం.

**వేర్వేరు సమయాల్లో..**

గుండె వేగాన్ని ఒత్తిడి, ఆందోళన, రక్తంలో ప్రవహించే హార్మోన్లతో పాటు రక్తపోటు, ఆందోళన తగ్గటానికి వేసుకునే మందులు కూడా ప్రభావితం చేస్తాయి. కాబట్టి విశ్రాంతి సమయంలో గుండె వేగాన్ని సరిగ్గా గుర్తించటానికి వారం మొత్తమ్మీద వేర్వేరు సమయాల్లో అప్పుడప్పుడు పరీక్షించుకోవాలి. చాలా సందరాల్లో 80 కన్నా ఎక్కువసార్లు కొట్టుకుంటుంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

ఎప్పుడు చూసుకోవాలి?

శారీరక శ్రమ, వ్యాయామం వంటివి చేస్తే 1–2 గంటల తర్వాత.. కాఫీ, టీ వంటివి తాగితే అరగంట తర్వాతే నాడి చూసుకోవాలి. ఉదయం పూట నిద్ర లేచాక మంచం మీది నుంచి దిగకముందే గుండె వేగాన్ని పరీక్షించుకోవటం ఉత్తమం.

## వ్యాయామానికి ముందు ఏం తినాలంటే..!!



జిమ్‌కు వెళ్లే ముందు కొంతమంది ఏమీ తినరు..మరి కొందరు ఎలాగో కసరత్తులు చేస్తాం కదా అని ఇష్టమైన ఆహారం లాగించేస్తారు. కానీ ఆ విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పూర్తి ప్రయోజనం ఉండదు. ఓట్స్‌ను తీసుకోవడం వల్ల పిండిపదార్థాలు శరీరంలోకి నెమ్మదిగా విడుదలవుతాయి.

అంటే కసరత్తులు చేస్తున్నంతసేపు ఉత్సాహంగా ఉండటానికి కావల్సిన శక్తి వస్తూ ఉంటుంది. ఒకేసారి అలిసిపోయినట్లు అనిపించదు. అందుకే జిమ్‌కు వెళ్లే ముందు ఒక గిన్నె నిండా ఓట్స్ తిని చూడండి. అరటిపండ్లలో పొటాషియం, త్వరగా జీర?మయ్యే పిండిపదార్థాలు పుష్కలంగా ఉంటాయి. పైగా కావల్సిన శక్తి కూడా అందుతుంది.

గుడ్డులోని తెల్లసొన తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన మాంసక ృత్తులు అందుతాయి. రెండు గుడ్ల తెల్లసొనలో 8 గ్రాముల మాంసక ృత్తులు ఉంటాయి. పైగా కొవ్వు సమస్య ఉండదు.

నిద్ర లేవగానే జిమ్‌కు వెళ్తుంటే ఖాళీకడుపున కాకుండా ఒక గిన్నెనిండా పెరుగు తిని చూడండి. దీనివల్ల శరీరం చురుగ్గా ఉంటుంది. గుడ్డు తినని వారు కూరగాయలూ, సెనగపిండీ%ా% కలిపి దోసెలా వేసుకుని తినొచ్చు.

దీంట్లో వీలైనన్ని ఎక్కువ కూరగాయల ముక్కలు ఉండేలా చూసుకోవాలి. యాపిల్‌ముక్కలూ, పీనట్ బటర్ కలిపి తింటే ఒక కొత్త రుచి మన నోటికి పరిచయం చేసినట్లే. ఈ రెండింటినీ కలిపి తినడం వల్ల శరీరానికి కావల్సిన పిండిపదార్థాలూ, మాంసక ృత్తులు శరీరానికి అందుతాయి.





## వరుస లాభాల్లో మార్కెట్లు.. 800 పాయింట్లకుపైగా పెరిగిన సెన్సెక్స్



**ముంబై-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ లాభాల బాట పట్టాయి. గురువారం వరుసగా ఐదో సెషన్లో సూచీలు లాభాల్లో ముగిశాయి. త్వరలో ఆర్బీఐ ఎంపీసీ సమావేశం జరుగనున్న విషయం తెలిసిందే. వడ్డీ రేట్లపై కోత విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో మార్కెట్లలో ఉత్సాహం నింపినట్లయ్యింది. దానికి తోడు ప్రపంచ మార్కెట్లలోని సానుకూల పవనాలతో పాటు విదేశీ మదుపరులు కొనుగోళ్లకు దిగడంతో సూచీలు పెరిగాయి. క్రితం సెషన్తో పోలిస్తే సెన్సెక్స్ 81,182.74 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,467.37 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 82,317.74 పాయింట్ల మార్క్ని తాకింది. చివరకు 809.53 పాయింట్లు పెరిగి.. 81,765.86 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 240.95 పాయింట్లు పెరిగి 24,708.40 స్థిరవడింది. దాదాపు 2,050 షేర్లు పెరగ్గా.. 1758 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టీసీఎస్, ఇన్ఫోసిస్, టైటాన్ కంపెనీ, ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ అత్యధికంగా లాభపడ్డాయి. ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ ఆటో, హెచ్డీఎఫ్సీ లైఫ్, ఎన్టీపీసీ, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ నష్టపోయాయి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండెక్స్ 2శాతం పెరగ్గా.. రియాల్టీ, పీఎస్యూ బ్యాంక్ మినహా మిగిలిన అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్క్యాప్, స్మాల్క్యాప్ సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి.

# అమెరికా-చైనా టెక్ వార్



**వాషింగ్టన్/బీజింగ్-నవభూమి:** అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలైంది. అయితే ఈసారిది టెక్నాలజీ వార్ను సంతరించుకున్నది. చిప్ తయారీపై తీవ్ర ప్రభావం చూపేలా ఇరు దేశాలు పరస్పర ఆంక్షల్ని, నిషేధాల్ని తెచ్చిపెట్టుకున్నాయి మరి. ఈ మేరకు సోమవారం బైడెన్ సర్కారు నిర్ణయాలుంటే.. వాటికి ప్రతిగా మంగళవారం జిన్పింగ్ ప్రభుత్వం నిర్ణయాలు వచ్చాయి. నిజానికి గ్లోబల్ సెమీకండక్టర్ ఇండస్ట్రీలో అమెరికా, చైనాలు ఆధిపత్యం కోసం గత కొంతకాలం నుంచి కొట్టుకుంటున్నాయి. దాన్ని తీవ్రతరం చేస్తూ అమెరికా కొన్ని కొత్త నిబంధనల్ని తీసుకొచ్చింది. ఇవి 140 చైనా సంస్థల్ని ప్రభావితం చేస్తున్నాయి. ఇందులో ప్రధాన సెమీకండక్టర్ తయారీ సంస్థలైన పయోటెక్, సైక్యారియర్, నౌరా టెక్నాలజీ గ్రూప్లున్నాయి. కాగా, అడ్వాన్స్డ్ సెమీకండక్టర్ (చిప్) తయారీ టెక్నాలజీ చైనాకు అందకూడదనే లక్ష్యంగా ఆయా ఎగుమతులపై అమెరికా ఆంక్షల్ని విధించినట్టు తెలుస్తున్నది. కటింగ్-ఎడ్జ్ అడ్వాన్స్మెంట్స్ సాంకేతికతలో చైనా దూకుడుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో దానికి బ్రేకులు వేసేందుకే ఆ టెక్నాలజీలో బలంగా ఉన్న అగ్రరాజ్యం ఈ చర్యలకు దిగిందన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి.

**చైనా ప్రతీకార చర్యలు**

అమెరికా తీరుకు చైనా గట్టిగానే స్పందించింది. సెమీకండక్టర్ల తయారీలో కీలక పాత్ర పోషించే విడిభాగాల ఎగుమతులకు బ్రేక్ వేసింది. అమెరికాకు గాలియం, జర్మేనియం, ఆంటిమొని తదితర ప్రధాన హై టెక్నాలజీ సరకు రవాణాకు కళ్లెం వేసింది. జాతీయ భద్రతపై ఆందోళనల దృష్ట్యా మిలిటరీ కోసమైనా, పౌర అవసరాల కోసమైనా జరిగే వీటి ఎగుమతుల్ని నిషేధిస్తున్నట్టు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇంతకుముందు వీటి ఎగుమతులపై ఆంక్షలుండగా, ఇప్పుడు పూర్తిగా నిషేధాన్ని తెచ్చింది. ప్రపంచవ్యాప్తంగా గాలియం, జర్మేనియం లభ్యత చాలాచాలా తక్కువగా ఉన్నది. దొరికే ఆ కొద్ది నిల్వలు సైతం చైనాలోనే ఎక్కువగా ఉన్నాయి. కాగా, సెల్ఫోన్లు, కార్లు, సోలార్ ప్యానెల్స్, మిలిటరీ టెక్నాలజీల్లో వాడే కంప్యూటర్ చిప్స్ తయారీకి ఈ ముడి పదార్థాలన్నీ కూడా చాలాచాలా కీలకం. ఇంకా చెప్పాలంటే మిలిటరీ అప్లికేషన్ల దగ్గర్నుంచి కృత్రిమ మేధస్సు వరకు ఈ సెమీకండక్టర్లే ప్రధానం. దీంతో అమెరికా-చైనా వాణిజ్య సంబంధాలు ఒక్కసారిగా చెడినైట్టెంది. అంతకుముందు అమెరికా.. కొత్త తరం సాంకేతికతతోకూడిన చిప్ల తయారీలో వినియోగించే పరికరాలు, అత్యున్నత శ్రేణి మెమరీ చిప్స్, సాఫ్ట్వేర్ ఉత్పత్తుల ఎగుమతుల్ని కఠినతరం చేసింది. గతంలోనూ వీటిపై నిషేధం విధించినా ఆ తర్వాత సడలించింది. మానవ సాయంతో నిమిత్తం లేకుండా స్వయంప్రతిపత్తితో పనిచేయగలిగిన ఆయుధాల తయారీలో ఈ చిప్లే కీలకం. వాటి విడిభాగాలు ప్రస్తుతం అమెరికా నుంచే చైనాకు పెద్ద ఎత్తున వెళు ్తన్నాయి.

**ట్రంప్ రాకముందే..**

అమెరికా నూతన అధ్యక్షుడిగా మరోసారి డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది జనవరిలో గద్దెనెక్కబోతున్నారు. ఈ క్రమంలో ట్రంప్ వచ్చిన తర్వాత అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలవుతుందన్న అంచనాలు నెలకొన్నాయి. కానీ ఇప్పుడే ఆ వాతావరణం ఏర్పడటం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. నిజానికి ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కంటే ఆ స్థానంలో ముందున్నది ట్రంపే. అప్పుడు ట్రంప్ దూకుడు.. చైనాతో పరస్పర సుంకాలకు దారితీసింది. కానీ బైడెన్ రాకతో పరిస్థితులు కొంత శాంతించాయి. అయినప్పటికీ గత మూడేండ్లలో అమెరికా-చైనా మధ్య ఈ రకమైన పోరు వస్తూపోతూనే ఉన్నది. ఇప్పుడది తీవ్రరూపం దాల్చగా.. ట్రంప్ రాకతో ఇంకెంత తీవ్రతను సంతరించుకుంటుందోనన్న ఆందోళనలు అంతటా వ్యాపిస్తున్నాయిప్పుడు. ఇక ట్రంప్ హయాంలో చైనా నుంచి అమెరికాకు పెద్ద ఎత్తున జరిగే ఎగుమతుల కట్టడే లక్ష్యంగా సుంకాల పెంపు జరిగింది. కానీ ఇప్పుడు చిప్ తయారీలో ఆధిపత్యం కేంద్రంగా నిర్ణయాలుంటున్నాయి. మొత్తానికి వచ్చే ఏడాది నుంచి సెమీకండక్టర్ ఇండస్ట్రీల్లో అలజడులు ఖాయమనే చెప్పవచ్చు.

**భారత్కు లాభమేనా?**

అమెరికా-చైనా మధ్య చోటుచేసుకున్న ఈ ట్రేడ్ అండ్ టెక్ వార్.. భారత్కు లాభమేనా? అంటే అవుననే సమాధానాలే వస్తున్నాయి. ఇందుకు ట్రంప్ హయాంలో వచ్చిన అవకాశాల్నే గుర్తుచేస్తున్నారు. నాడు చైనాతో అమెరికా వాణిజ్యం పడిపోగా.. భారత్సహా మరికొన్ని దేశాలకు పెరిగింది. అమెరికాకు భారత్, వియత్నాం, మెక్సికో నుంచి ఆయా ఉత్పత్తుల ఎగుమతి పుంజుకున్నది. ఇప్పుడు కూడా అమెరికా సాయంతో సెమీకండక్టర్ ఇండస్ట్రీలో భారత్ నిలదొక్కుకోవచ్చన్న అంచనాలున్నాయి. నిజానికి అంతర్జాతీయంగా భారత్ ఎదుగుదలను చైనా అడ్డుకుంటున్నది. కానీ ఇదే సమయంలో భారత్పట్ల అమెరికా సానుకూల వైఖరిని ప్రదర్శిస్తున్నది. పైగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, డొనాల్డ్ ట్రంప్కు నడుమ మంచి స్నేహభావం ఉండటం కూడా ఇక్కడ కలిసొస్తుందని అంటున్నారు. భారత్ వంటి పెద్ద మార్కెట్ను వదులుకోవడం అమెరికాకు నష్టమేనని, కాబట్టి సాంకేతికంగా అగ్రరాజ్యం నుంచి సహకారం ఉంటుందనే ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే అమెరికా తాజా నిర్ణయం జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్ తదితర దేశాలనూ కొంత ఇబ్బంది పెడుతున్నది. దీంతో ఆసియా మార్కెట్లో అమెరికా-చైనా ట్రేడ్ వార్ గట్టిగానే ప్రకంపనల్ని సృష్టించేలా ఉన్నది.

## బీఎస్ఎన్ఎల్కు కొత్తగా 55 లక్షల సబ్స్క్రైబర్లు.. ఈ సంస్థలకు మాత్రం షాకింగ్..



**న్యూఢిల్లీ-నవభూమి:**జియో, ఎయిర్ టెల్, వీఐ చేసిన పెద్ద పొరపాటు వల్ల ప్రస్తుతం ప్రభుత్వ టెలికాం సంస్థ అయిన భారీగా ప్రయోజనం పొందుతోంది. ఎందుకంటే జూలై 2024 నుంచి ఈ ప్రైవేట్ టెలికాం కంపెనీలు నెలవారీ రీఛార్జ్ ప్లాన్లు భారీగా పెంచేశాయి. దీంతో అనేక మంది వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ... భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ వైపు మొగ్గు చూపారు. డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ తాజా డేటా ప్రకారం అక్టోబర్ 2024 నాటికి దాదాపు 55 లక్షల మొబైల్ వినియోగదారులు తమ నంబర్లను ప్రభుత్వ టెలికాం సంస్థ పోర్ట్ చేసుకున్నారు.

ఈ తాజా రిపోర్ట్ చూసిన ప్రైవేట్ టెలికాం కంపెనీలు షాక్ అయ్యాయని చెప్పవచ్చు. తన నెట్వర్క్కు గత 4 నెలల్లో ఈ రికార్డు వినియోగదారులను దక్కించుకుంది. ఇదే సమయంలో భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ మినహా మరే ఇతర టెలికాం ఆపరేటర్ల వినియోగదారుల సంఖ్య పెరుగకపోవడం విశేషం. మరోవైపు ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో అత్యధిక నష్టాన్ని చవిచూసింది. దేశంలోని అతిపెద్ద టెలికాం కంపెనీగా ఉన్న ఈ సంస్థ ఏకంగా 1 కోటి మందికి పైగా వినియోగదారులను కోల్పోయింది.

**65 లక్షల మందిలో**

ప్రభుత్వ టెలికాం సంస్థ ఈ నాలుగు నెలల్లో మొత్తం 6.5 మిలియన్ల అంటే 65 లక్షల మంది కొత్త వినియోగదారులను చేర్చుకుంది. వీరిలో 55 లక్షల మంది వినియోగదారులు %వీచీూ% ద్వారా %దీూచీూ% నెట్వర్క్కు కనెక్ట్ అయ్యారని %దీూచీూ% తెలుపడం విశేషం. ఈ ప్రైవేట్ టెలికాం కంపెనీలు జూలైలో తమ మొబైల్ రీఛార్జ్ ప్లాన్లను పెంచాయి. ప్రైవేట్ కంపెనీలు ఒక్కో యూజర్కు సగటు ఛార్జీలను (%ూా=ాఖ%) పెంచడానికి మొబైల్ టారిఫ్లను 25% వరకు పెంచేశాయి. అప్పటికే ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న ప్రజానీకం, రేట్లను పెంచడంతో చిర్రెత్తిపోయారు. దీంతో అనేక మంది ప్రత్యామ్నాయ మార్గమైన బీఎస్ఎన్ఎల్కు పోర్ట్ అయ్యారు.

**త్వరలో 5జీ కూడా..**

పూర్తిగా 4జీ కనెక్టివిటీ లేకపోయినా కూడా లక్షల మంది వినియోగదారులు వైపు మొగ్గు చూపడం విశేషం. ఇదే సమయంలోకూడా తన నెట్వర్క్ విస్తరణను వేగంగా చేయాలని భావిస్తోంది. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ భారతదేశం అంతటా వచ్చే ఏడాది జూన్ నాటికి ఏకకాలంలో 4%+% సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఇటీవల దాదాపు 51 వేల కొత్త 4జీ మొబైల్ టవర్లను ఇన్స్టాల్ చేసింది.

**భారతదేశం అంతటా**

వచ్చే ఏడాది జూన్ నాటికి మరో లక్ష 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. వచ్చే ఏడాది జూన్ నాటికి భారతదేశం అంతటా వాణిజ్యపరంగా 4+జి సేవలను ప్రారంభించనున్నట్లు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఇటీవల తెలిపారు. ఇప్పుడు 5%+% సేవను కూడా పరీక్షిస్తోందని, ఇది కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తుందని కేంద్ర మంత్రి అన్నారు.

## ఇది కదా లక్కంటే.. అప్పటి 100 రూపాయల పెట్టుబడి, ఇప్పుడు 1.7 కోట్లు

**న్యూఢిల్లీ-నవభూమి:**ఇటీవల కాలంలో స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేసే వారికి పలు రకాల పెన్నీ స్టాక్స్ మంచి లాభాలను అందిస్తున్నాయి. కేవలం వేల రూపాయల పెట్టుబడులు చేసిన వారిని లక్షాధికారులను చేస్తున్నాయి. మాములుగా అయితే రెండింతల లాభం లేదా అంతకు మించి రావాలంటే 5 నుంచి 10 ఏళ్లు పడుతుంది. కానీ నాలుగేళ్ల క్రితం వినూత్నంగా ఆలోచించి బిట్ కాయిన్పై పెట్టుబడులు చేసిన వారు ప్రస్తుతం కోటీశ్వరులుగా మారారు. అవును మీరు విన్నది నిజమే. అయితే ఎంత పెట్టుబడి చేశారు, ఎలా వారి ఆదాయం ఎలా పెరిగిందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

**ఆశ్చర్యకరమైన రాబడి**

అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో మరోసారి బిట్ కాయిన్ వార్తల్లో నిలిచింది. అమెరికా ఎన్నికల ఫలితాల తర్వాత దీనిలో పెరుగుదల భారీగా కనిపిస్తోంది. వాస్తవానికి బిట్కాయిన్ 2009 సంవత్సరంలో ప్రారంభించబడింది. అప్పుడు దీని ధర సున్నా రూపాయలు. కానీ ఇప్పుడు 2024 డిసెంబర్ 5 నాటికి ఒక బిట్కాయిన్ ధర 86 లక్షల రూపాయలకు చేరుకుంది. ఆ సమయంలో..నవంబర్ 24 గురించి మాట్లాడితే ఒక బిట్కాయిన్ ధర 97,654.9 డాలర్లు, అంటే దాదాపు 82.43 లక్షల రూపాయలు. అంటే ఈ పెట్టుబడి ఆశ్చర్యకరమైన రాబడిని ఇచ్చిందని చెప్పవచ్చు. ఎందుకంటే 2011లో బిట్కాయిన్ ధర కేవలం 1 డాలర్ అంటే 45.50 రూపాయలు. ఆ సమయంలో ఎవరైనా 100 రూపాయలు పెట్టుబడి పెట్టి 2.22 బిట్కాయిన్లను కొనుగోలు చేసి ఉంటే, ఇప్పుడు లక్ష డాలర్ల ప్రకారం దాని విలువ 1.72 కోట్లకు చేరి ఉండేది.

**కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థ**

దీంతో వీటిలో పెట్టుబడులు చేసిన వారు ప్రస్తుతం ఫుల్ ఖుషీ అవుతున్నారు. మరోవైపు అదే సమయంలో పెట్టబడులు చేయాలని చూసి, ఆగిపోయిన వారి మాత్రం ప్రస్తుతం నిరాశ పడుతున్నారు. తక్కువ సమయంలోనే కోటీశ్వరులు అయ్యే ఛాన్స్ మిస్సైందని భావిస్తున్నారు. 2020లో కరోనా సమయంలో అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు పడిపోయాయి. అదే సమయంలో క్రిప్టోకరెన్సీ విలువ 7,161 డాలర్లుగా ఉంది. అంటే భారత కరెన్సీ ప్రకారం చూస్తే 5,72,880 రూపాయలు.ఆ సమయంలో రెండు బిట్ కాయిన్లు తీసుకున్నా కూడా వారు ఇప్పుడు కోటీశ్వరులుగా మారిపోయారని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రస్తుతం ఒక్క బిట్ కాయిన్ విలువ లక్ష డాలర్లను దాటేసింది. ప్రస్తుతం భారత కరెన్సీ ప్రకారం చూస్తే ఒక బిట్ కాయిన్ విలువ రూ. 86 లక్షలుగా ఉంది.

## జహీరాబాద్ నిమ్జ్లో ప్యూర్ ఈవీ ప్లాంట్




**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ప్యూర్ ఈవీ..తెలంగాణలో మరో ప్లాంట్ను ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతున్నది. ఇప్పటికే సంగారెడ్డి వద్ద ప్లాంట్ ఉండగా, కొత్తగా జహీరాబాద్ నిమ్జ్లో రూ.400 కోట్ల పెట్టుబడితో మరో ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పబోతున్నట్లు కంపెనీ ఫౌండర్, ఎండీ నిశాంత్ డొంగ్రీ తెలిపారు. 40 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయబోతున్న ఈ యూనిట్ వచ్చే రెండేండ్లలో అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. నెలకు 12 వేల నుంచి 15 వేల యూనిట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో కొత్తగా వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న సంగారెడ్డి ప్లాంట్తో 500 మంది ఉపాధి పొందుతున్నారన్నారు. కంపెనీకి చెందిన వాహనాలకు దేశవ్యాప్తంగా డిమాండ్ అధికంగా ఉండటంతో ఈ నూతన ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశీయంగా 70 రిటైల్ అవుట్లెట్లు ఉన్నాయని, వచ్చే రెండున్నరేండ్లలో మరో 250 డీలర్షిప్లను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మరోవైపు, స్కూటర్, మోటార్సైకిళ్లలోనూ కృత్రిమ మేధస్సు ఆధారిత సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది.

## కొనసాగుతున్న రుపీ పతనం




**ముంబై-నవభూమి:** దేశీయ కరెన్సీకి మరిన్ని చిల్లులు పడ్డాయి. అంతర్జాతీయ ఫారెక్స్ మార్కెట్లో డాలర్కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతో రూపాయి చారిత్రక కని ష్ఠ స్థాయికా జారుకున్నది. డాలర్తో పోలిస్తే రూపాయి మారకం విలువ 7 పైసలు కోల్పోయి 84.75 వద్దకు పడిపోయింది. గ్లోబల్ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం వల్లనే కరెన్సీలు పతనం చెందాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 84.66 వద్ద ప్రారంభమైన రుపీ-డాలర్ రేటు 64.65-84.76 స్థాయిలో కదలాడింది.

**యూపీఐ లైట్ పరిమితి 5 వేలకు పెంపు**

ముంబై, డిసెంబర్ 4: యూపీఐ లైట్కు సంబంధించి ఆర్థిక లావాదేవీలు జరిపేవారికి రిజర్వుబ్యాంక్ శుభవార్తను అందించింది. యూపీఐ లైట్ వ్యాలెట్ పరిమితిని రూ.2 వేల నుంచి రూ.5 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించే ఉద్దేశంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. అలాగే ఒక్కో లావాదేవీ పరిమితిని రూ.500 నుంచి రూ.1,000కి సవరించింది. ఎలాంటి పిన్ నంబర్ లేకుండానే ఆఫ్లైన్లో మొబైల్ ద్వారా లావాదేవీలు జరిపేందుకుగాను ఆర్బీఐ గతంలోనే లైట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సేవల కోసం యూపీఐ లైట్ వ్యాలెట్ను నగదు ఉంచాల్సి ఉంటుంది.

## యూపీఐ యూజర్లకు గుడ్న్యూస్.. లైట్ వాలెట్ పరిమితి రూ.5వేలకు పెంచిన ఆర్బీఐ




**ముంబై-నవభూమి:** యూపీఐ ద్వారా చెల్లింపులు చేసే యూజర్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ.5వేలకు పెంచడంతో పాటు ప్రతి రూ.1000 వరకు గరిష్ఠంగా చెల్లింపు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. యూపీఐ ఆధారిత చెల్లింపుల వ్యవస్థను మరింత ప్రోత్సహించేందుకు ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. యూపీఐ లైట్ ద్వారా.. మొబైల్లో ఇంటర్నెట్ అందుబాటులో లేకపోయినా చెల్లింపులు చేసుకునేందుకు వీలుంటుంది. అంటే ఆఫ్లైన్లోనూ చెల్లింపులు చేయొచ్చన్నమాట. ఈ మేరకు 2022 జనవరిలో జారీ చేసిన ఆఫ్లైన్ ఫ్రేమ్వర్క్ నిబంధనలను ఆర్బీఐ బుధవారం సవరించింది. అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ (%ూఖీూ%) అవసరం లేనంత వరకు ఆఫ్లైన్ విధానంలో చెల్లింపులు జరుగుతాయి. పరిమితి తర్వాత తిరిగి వ్యాలెట్లో నగదు జమ చేసుకునేందుకు ఏఎఫ్ఏ ద్వారా ఆన్లైన్ మోడ్లో మాత్రమే చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆర్బీఐ పేర్కొంది. యూపీఐ లైట్ అనేది యూపీఐ పిన్ అవసరం లేకుండా తక్కువ మొత్తంలో జరిపే లావాదేవీలకు అనుమతించే వ్యాలెట్. ఫోన్పే, గూగుల్పే, యూపీఐ పే కారణంగా డిజిటల్ చెల్లింపుల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ప్రస్తుతం చెల్లింపులను మరింత విస్తరించేందుకు ఆర్బీఐ చర్యలు తీసుకుంటున్నది.

## బంగారం రేటు మళ్లీ తగ్గిందోచ్.. కానీ వెండి మాత్రం



**ముంబై-నవభూమి:** బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 20 రూపాయలు తగ్గింది. ఈ విధంగా 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర వరుసగా మూడో రోజు పతనం కావడం విశేషం. క్రితం సెషన్లో 10 గ్రాముల బంగారం ధర దాదాపు రూ. 78,000 స్థాయిలో ముగిసింది. కానీ ఈరోజు వెండి ధరలు మాత్రం స్థిరంగా ఉన్నాయి. వీటి ధరల్లో ఎలాంటి మార్పు లేదు. కిలోకు రూ. 90,900 రూపాయలుగా ఉంది.

**ఈరోజు బంగారం, వెండిా ధరలు**


ఈ క్రమంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 20 రూపాయలు తగ్గి రూ. 77,770కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 71,290కు చేరుకుంది. మరోవైపు ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 77, 920కి చేరగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 71,440 స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి ధరల వివరాలను ఇప్పుడు చుద్దాం.

దేశంలో ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (10 గ్రాములకు) (24 క్యారెట్స్, 22 క్యారెట్స్)

ఢిల్లీలో రూ.77, 920, రూ. 71,440
చెన్నైలో రూ. 77,770, రూ. 71,290
వడోదరలో రూ. 77,820, రూ. 71,340
ముంబైలో రూ. 77,770, రూ. 71,290
విజయవాడలో రూ. 77,770, రూ. 71,290
హైదరాబాద్లో రూ. 77,770, రూ. 71,290
కేరళలో రూ. 77,770, రూ. 71,290
బెంగళూరులో రూ. 77,770, రూ. 71,290
కోల్కతాలో రూ. 77,770, రూ. 71,290
పూణేలో రూ. 77,770, రూ. 71,290

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కిలోకు)

హైదరాబాద్లో రూ. 99,400
వడోదరలో రూ. 90,900
విజయవాడలో రూ. 99,400
ఢిల్లీలో రూ. 90,900
ముంబైలో రూ. 90,900
సూరత్లో రూ. 90,900
అయోధ్యలో రూ. 90,900
పాట్నాలో రూ. 99,400
చెన్నైలో రూ. 99,400
అహ్మదాబాద్లో రూ. 90,900
కేరళలో రూ. 99,400
కోల్కతాలో రూ. 90,900



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 హైదరాబాద్ శుక్రవారం 06 । డిసెంబర్ । 2024



# మంచి రెస్క్యూ ప్లాన్ చెబితే 20 వేల డాలర్ల ప్రైజ్: నాసా



**న్యూయార్క్-నవభూమి:** అంతరిక్ష కేంద్రంలో వివిధ ప్రయోగాల కోసం వెళ్లే వ్యోమగాములు ఒక్కోసారి అనుకోని అవాంతరాలు ఎదురైతే అక్కడే చిక్కుకుపోతారు. ప్రస్తుతం సునీతా విలియమ్స్ అలాగే చిక్కుకుపోయారు. మూడు నాలుగు వారాల పరిశోధన కోసం వెళ్లిన సునీతా విలియమ్స్ నెలల తరబడి అక్కడే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి సందర్భాల్లో వ్యోమగాములను భద్రంగా, తక్కువ ఖర్చుతో కాపాడి తీసుకొచ్చేందుకు ప్లాన్ చెప్పాలంటూ అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా ఓ పోటీ ఏర్పాటు చేసింది. లూనార్ మిషన్, అర్టెమిస్ మిషన్స్ ల సందర్భంగా ఇలాంటి అవాంతరాలు ఏర్పడితే వ్యోమగాములను భద్రంగా తరలించేందుకు ఉపయోగపడేలా ప్లాన్ ఉండాలని చెప్పింది.

ఆన్ లైన్ లో ఈ పోటీలో పాల్గొని మెరుగైన ప్లాన్ చెప్పిన వారికి 20 వేల డాలర్ల బహుమతి ఇస్తామని ప్రకటించింది. మన రూపాయల్లో సుమారు 17 లక్షలు గెల్చుకోవచ్చు. ఒక్క నాసా తరఫునే 20 వేల డాలర్లు కాగా ఇతరత్రా సంస్థల తరఫున ప్రకటించిన మొత్తం కూడా కలుపుకుంటే అన్నీ కలిపి 45 వేల డాలర్లు.. అంటే మన రూపాయల్లో 38 లక్షల పైమాటే. ఏ దేశ పౌరులు అయినా సరే ఈ పోటీలో పాల్గొనవచ్చు.

## రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్... 'జనరల్' కష్టాలు ఇలా తీరబోతున్నాయి!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతదేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ వ్యవస్థ అయిన రైల్వేస్ లో ప్రతీ రోజు భారీ సంఖ్యలో ప్రయాణాలు చేస్తారనేది తెలిసిన విషయమే! ఈ విషయంలో రిజర్వేషన్స్ ఉన్నవాళ్ల సంగతి కాసేపు పక్కనపెడితే.. ఎక్కువగా పేదలు ప్రయణించే, అత్యవసర పరిస్థితులుల్లో దాదాపు అందరూ ప్రయాణించే జనరల్ బోగీల్లో కష్టాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. జనరల్ బోగీల్లో ప్రయాణికులు పడే అగచాట్ల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.. ఒకసారి అనుభవిస్తే తెలుస్తుందని చెబుతారు. అయినప్పటికీ వాటి సంఖ్య మాత్రం పెరగదు! పేదలంటే చిన్న చూపా.. లేక, ఆదాయం తక్కువనే ఆలోచనా అనే చర్చా తెరపైకి వస్తుంటుంది. ఈ సమయంలో దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. అవును... రైళ్లలో పేదలు ప్రయాణించే జనరల్ బోగీల విషయంలో దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా... ఎక్స్ ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళ్లలో జనరల్ బోగీల సంఖ్యను దశలవారీగా పెంచుతున్నట్లు తెలిపింది. రెండే జనరల్ కోచ్ లు ఉన్న రైళ్లలో ఆ సంఖ్యను నాలుగుకు చేరుస్తున్నట్లు పేర్కొంది. ఇది కచ్చితంగా గుడ్ న్యూస్ అనే చెప్పాలి! ఇలా కొత్తగా ఏర్పాటు చేయబోతున్న జనరల్ బోగీలను ఎల్.హెచ్.బీ. పరిజ్ఞానంతో తయారు చేసినవని చెబుతున్నారు. పాత తరం ఐ.ఎస్..ఎఫ్. బోగీల్లో 90 సీట్లు ఉంటే.. ఎల్.హెచ్.బీ. బోగీల్లో సీట్ల సంఖ్య 100 ఉంటుంది. ఇలా వీటిలో ఎక్కువ మంది ప్రయాణించడానికి వీలు ఉండటంతో పాటు.. ప్రమాదాలు జరిగినప్పుడు తక్కువ నష్టం ఉంటుందని అంటున్నారు. వాస్తవానికి ఏసీ, స్లీపర్ క్లాసుల్లో ఈ ఎల్.హెచ్.బీ. బోగీలను ప్రవేశపెడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా జనరల్ క్లాస్ లోనూ ఎల్.హెచ్.బీ. కోచ్ లు అందుబాటులోకి తేనున్నారు. ఇప్పటికే జోన్ పరిధిలో 19 ఎక్స్ ప్రెస్ రాళ్లకు 66 ఎల్.హెచ్.బీ. కోచ్ లను ప్రవేశపెట్టగా.. మరో 21 రైళ్లకు 80 బోగీలు అందుబాటులోకి వస్తాయని అంటున్నారు! ఈ సందర్భంగా స్పందించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ... రైల్వే శాఖ దేశవ్యాప్తంగా 370 రైళ్లలో అదనంగా ఎల్.హెచ్.బీ. బోగీలను దశలవారీగా జత చేస్తోందని తెలిపారు! ఫలితంగా.. ప్రతీ రోజు అదనంగా సుమారు 70 వేల మంది ప్రయాణికులు జనరల్ బోగీల్లో ప్రయాణించేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు.

## తాలిబన్ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన క్రికెటర్ రషీద్ ఖాన్



**కాబూల్-నవభూమి:** మెడికల్ విద్యలో ఆడవాళ్లను బ్యాన్ చేస్తూ ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. మిడ్‌వైఫ్, నర్సింగ్ లాంటి కోర్సులను అమ్మాయిలు చదవరాదు అని తాలిబన్ ఇటీవల హుకూం ఇచ్చింది. అయితే తాలిబన్ విధించిన ఆంక్షలపై ఇప్పటికే అంతర్జాతీయ దేశాలు స్పందిస్తున్నాయి. తాజాగా ఆ దేశ క్రికెటర్ రషీద్ ఖాన్( రియాక్ట్ అయ్యారు. ఎక్స్ అకౌంట్‌లో అతను తన ఆవేదన వ్యక్తం చేశారు. ఆఫ్ఘన్ మెడికల్ సంస్థల్లో సోదరి, తల్లులు చదవకుండా ఆంక్షలు విధించడం నిరుత్సాహాన్ని కలిగిస్తోందన్నారు.
ఇస్లామిక్ ప్రబోధాల్లో విద్య కేంద్ర బిందువుగా నిలుస్తుందని రషీద్ తెలిపారు. పురుషులకు, మహిళలకు జ్ఞానార్జన కీలకమైందన్నారు. స్త్రీ,పురుషులిద్దరూ సమానంగా విద్యను అభ్యసించాలని ఖురాన్ సూక్తిని తెలిపారు. తాలిబన్ నిర్ణయం వల్ల అమ్మాయిల భవిష్యత్తు మాత్రమే కాదు, మన సమాజ సమస్యలను కూడా ఎత్తు చూపుతోందన్నాడు. సోషల్ మీడియా అమ్మాయిలు వ్యక్తం చేస్తున్న ఆవేదన వాళ్ల పోరాటాన్ని ప్రస్ఫుటిస్తుందన్నారు. ఆఫ్ఘనిస్తాన్ తీసుకున్న నిర్ణయాన్ని పునర్ సమీక్షించుకోవాలని రషీద్ అభ్యర్థించారు.

## అవిశ్వాస తీర్మానంలో ఓడిన ఫ్రాన్స్ ప్రధాని .. వ్యతిరేకంగా 331 మంది ఓటేశారు



**పారిస్-నవభూమి:** ఫ్రాన్స్ ప్రధాని మైఖేల్ బార్నియర్‌కు చుక్కెదురైంది. జాతీయ పార్లమెంట్‌లో జరిగిన అవిశ్వాస తీర్మానంలో ఆయన ఓడిపోయారు. దీంతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. అతివాద, వామపక్ష నేతలందరూ బార్నియర్‌కు వ్యతిరేకంగా ఓటేశారు. బడ్జెట్ కేటాయింపులపై మొదలైన రగడ.. ప్రధాని పీఠానికే ఎసరుపెట్టింది. సోషల్ సెక్యూర్టీ బడ్జెట్ ప్లాన్ నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 49.3 ద్వారా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అవిశ్వాసంలో ఓడిన ప్రధాని బార్నియర్.. ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని నడపనున్నారు. మాజీ ప్రధాని గాబ్రియల్ అటల్ కూడా ఇలాగే తమ ప్రభుత్వాన్ని నడిపిన విషయం తెలిసిందే. ఆపద్ధర్మ ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందించే వీలు ఉండదు. అయితే అధ్యక్షుడు మాక్రన్ కొత్త ప్రధానిని నామినేట్ చేసే అవకాశాలు ఉన్నాయి. దానికి మాత్రం ప్రత్యేకమైన డెడ్‌లైన్ ఏదీ లేదు. 24 గంటల్లో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు అధ్యక్షుడు మాక్రన్ తెలిపారు. ప్రస్తుత పార్లమెంట్‌లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ లేని కారణంగా.. కొత్త ప్రధాని ఎన్నిక సంక్లిష్టంగానే మారనున్నది. కొత్త ప్రధాని ఎవరు అవుతారన్న దానిపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత సైనిక శాఖ మంత్రి సెబాస్టియన్ లెకోర్న్ పేరు వినిపిస్తున్నది. సెంట్రిస్టు మోడెమ్ పార్టీ నేత ఫ్రాంకోయిస్ బేరౌ పేరు కూడా ప్రస్తావనలో ఉన్నది. వామపక్ష ఎన్ఎఫ్‌పీ కూటమి మాత్రం ఆర్థికవేత్త లూసి కాస్టెట్స్ పేరును ప్రస్తావిస్తున్నది. దేశాన్ని పాలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల కాస్టెట్స్ పేర్కొన్నారు.

## ఇది కదా నిజాయితీ అంటే.. 33 ఏళ్లలో 57 పోస్టింగ్‌లు, విరమణ 5 నెలల ముందు మరోకటి



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లో అత్యంత నిజాయితీపరుడు, అత్యంత బదిలీ అయిన ఐఏఎస్ అధికారుల్లో ఒకరైన అశోక్ ఖేమ్కా ) మళ్లీ బదిలీ అయ్యారు. హర్యానా కేడర్ 1991 బ్యాచ్‌కు చెందిన అశోక్ ఖేమ్కాకు ప్రింటింగ్, స్టేషనరీ శాఖ నుంచి రవాణా శాఖలో అదనపు ప్రధాన కార్యదర్శి పదవిని ఇటీవల అప్పగించారు. ఖేమ్కా పదవీ విరమణకు కేవలం ఐదు నెలల ముందు మరో విభాగంలో పోస్టింగ్ పొందడం విశేషం. ఇప్పుడు ఆయన రవాణా శాఖలో 1994 బ్యాచ్ అధికారి నవదీప్ విర్క్ స్థానంలో చేరారు. దాదాపు దశాబ్దం తర్వాత ఖేమ్కా తిరిగి రవాణా శాఖకు వచ్చారు. 2024 హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత మళ్లీ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైంది. దీంతో సీనియర్ నేత అనిల్ విజ్‌కు రవాణా శాఖ మంత్రి పదవి ఇచ్చింది. ఈ క్రమంలో ఐఏఎస్ అధికారి అశోక్ ఖేమ్కాను తమ శాఖలో నియమించాలంటూ ఇటీవల కేబినెట్ మంత్రి అనిల్ విజ్ ప్రభుత్వానికి లేఖ రాశారు. దీంతో హర్యానా ప్రభుత్వం రవాణా శాఖలో ఖేమ్కాను నియమించింది. దీనిపై రవాణా శాఖ మంత్రి అనిల్ విజ్ సంతోషం వ్యక్తం చేశారు. అంతకుముందు మనోహర్ లాల్ ఖట్టర్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంలో ఖేమ్కా రవాణా కమిషనర్‌గా పనిచేశారు. ఆయన పదవీకాలం స్వల్పకాలికం. కేవలం నాలుగు నెలలు మాత్రమే. కానీ ఆ సమయంలో భారీ ట్రక్కులు, ట్రైలర్‌లకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌లను జారీ ఆయన చేయడానికి నిరాకరించారు. దీంతో జనవరిలో ట్రక్ డ్రైవర్ల సమ్మెకు దారితీసింది. 1989 సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్ 1989 ప్రకారం వారి వాహనాలను సవరించడానికి ట్రక్కు డ్రైవర్లకు ఒక సంవత్సరం ఇవ్వడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను పరిష్కరించింది. ఆ సమయంలో రవాణా రంగంలో అవినీతిని పరిష్కరించడానికి తాను చేసిన ప్రయత్నాలను గుర్తు చేసుకుంటూ, తీవ్రమైన పరిమితులు, స్వార్థ ప్రయోజనాలను ఎదుర్కోవడం గురించి ఖేమ్కా ట్వీట్ చేశారు. ఐఏఎస్ అశోక్ ఖేమ్కా కెరీర్ తరచుగా బదిలీల ద్వారా గుర్తించబడింది. తరచుగా తక్కువ ప్రాముఖ్యత లేని విభాగాలకు బదిలీ అయ్యారు. ఆయన కెరీర్‌లో ప్రతి ఆరు నెలలకు సగటున బదిలీ కావడం విశేషం. ఇన్ని సవాళ్లు ఎదురైనా అవినీతికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఆయన కట్టుబడి ఉన్నారు.

33 ఏళ్ల కెరీర్‌లో..హర్యానాకు చెందిన సీనియర్ ఐఏఎస్ అశోక్ ఖేమ్కా తన 33 ఏళ్ల కెరీర్‌లో 57 స్థానాల్లో పోస్టింగులు పొందారు. ఈ పదవి కాలంలో ఖేమ్కా నిజాయితీ గల ఐఏఎస్‌గా ఆదర్శంగా నిలిచారు. అశోక్ ఖేమ్కా ఏప్రిల్ 30, 2025న పదవీ విరమణ చేయనున్నారు. 2012లో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రాకు సంబంధించిన గురుగ్రామ్ ల్యాండ్ డీల్ మ్యుటేషన్‌ను రద్దు చేయడంతో ఖేమ్కా అప్పుడు జాతీయ స్థాయిలో వార్తల్లో నిలిచారు. మ్యుటేషన్ అనేది భూమి యాజమాన్య బదిలీలో ఒక భాగం. దీంతోపాటు విజిలెన్స్ బ్యూరోకు అధిపతిగా తన సేవలను అందిస్తానని గత ఏడాది ఖేమ్కా ముఖ్యమంత్రి ఖట్టర్‌కు లేఖ రాశారు. అవకాశం దొరికితే అవినీతిపై నిజమైన యుద్ధం చేసేందుకు సిద్ధమన్నారు. జనవరి 23, 2023 నాటి తన లేఖలో అధికారుల మధ్య పనిలో అసమాన పంపిణీ వంటి అంశాలను ప్రస్తావించారు.

## కుటుంబ బంధాల్లో స్మార్ట్‌ఫోన్ల చిచ్చు




**న్యూఢిల్లీ-నవభూమి:** అన్నం తినేటప్పుడు.. బండిమీద వెళ్లేటప్పుడు.. శుభకార్యాలకు హాజరైనప్పుడు.. ఆఖరికి ఎవరైనా చనిపోతే చూడడానికి వెళ్లినప్పుడు కూడా.. అరచేత ఫోన్ ఉండాల్సిందే! ఆ ఫోన్ చూడాల్సిందే!! బండిమీద వెళ్లేటప్పుడైతే.. కర్ణాభరణాల్లాగా చెవిలో ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని పాటలో, యూట్యూబ్ ఆడియోలో వినడం! మాటలు రాని పసిపిల్లలు సైతం.. అన్నం తినాలంటే వారి చేతిలో స్మార్ట్‌ఫోన్ అనే లంచం పడాల్సిందే!! ఇలా స్మార్ట్‌ఫోన్లకు పూర్తిగా బానినలైపోవడంతో.. తల్లిదండ్రులు, పిల్లల మధ్య బంధాలపై తీవ్ర దుష్ప్రభావం పడుతోందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఫోన్లే తమ మధ్య సంబంధాల్లో ప్రతికూల మార్పులకు కారణమవుతున్న విషయాన్ని అటు తల్లిదండ్రులు (66 శాతం మంది), ఇటు పిల్లలు (56 శాతం మంది) గుర్తిస్తున్నా.. ఎవ్వరూ ఫోన్ వినియోగాన్ని నియంత్రించుకోవడానికి ఇష్టపడట్లేదని తేలింది. చైనీస్ మొబైల్ కంపెనీ వివో.. 'సైబర్ మీడియా రిసెర్చ్' అనే సంస్థతో 'వివో స్విచాఫ్ 2024' పేరిట ఈ అధ్యయనం చేయించింది. తల్లిదండ్రులు రోజుకు సగటున 5 గంటలపాటు.. పిల్లలు నాలుగు గంటలసేపు స్మార్ట్‌ఫోన్లలో సామాజిక మాధ్యమాల వినియోగానికి, వినోద వీడియోల వీక్షణకు అంకితమవుతున్నట్టు అందులో వెల్లడైంది. ఇలా ఎక్కువసేపు స్మార్ట్‌ఫోన్లను వినియోగించడం వల్ల వ్యక్తిగత సంబంధాలు దెబ్బతింటున్నాయని అధ్యయన నివేదికలో పేర్కొన్నారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, అహ్మదాబాద్, పుణె నగరాల్లో 1543 మందితో నిర్వహించిన ఈ అధ్యయన నివేదిక ప్రకారం..ఫోన్ల అధిక వినియోగం తమ మధ్య ఘర్షణలకు కారణమవుతోందని ఈ సర్వేలో పాల్గొన్నవారిలో 73% తల్లిదండ్రులు, 69 శాతం మంది పిల్లలు అంగీకరించారు.
ఫోన్ లేకుండా బతకలేమని 76% మంది తల్లిదండ్రులు, 71 శాతం మంది పిల్లలు స్పష్టం చేశారు.
ఫోన్‌లో అత్యధిక సమయం సోషల్ మీడియా పోస్టులు, వినోదాన్ని కలిగించే కార్యకలాపాలకే వెచ్చిస్తున్నామని.. స్మార్ట్‌ఫోన్లకు తాము బానిసలయ్యామని.. 64 శాతం మంది పిల్లలు చెప్పారు.
తమ స్నేహితులు గనక సోషల్ మీడియా యాప్స్‌లో లేకపోతే.. వాటిని తాము ఉపయోగించబోమని మూడింట రెండొంతుల మంది పిల్లలు చెప్పారు. 90% మందికి పైగా పిల్లలు అసలు ఈ సోషల్ మీడియా యాప్స్ లేకపోతే బాగుండని అభిప్రాయపడ్డారు.

## ఏఐ రాగాల రోబో వయొలినిస్ట్!



**'న్యూఢిల్లీ-నవభూమి:** అందుగలదిందు లేదని సందేహము వలదు.. కృత్రిమ మేధ ఎందెందు వెదకి చూచిన అందందే కలదు' ..అనడానికి అక్షరాలా నిదర్శనమీ రోబోటిక్ వయొలెనిస్ట్! ఈ చిత్రంలో చేతిలో వయొలిన్‌తో కనిపిస్తున్న వ్యక్తి.. రాఘవసింహన్ శంకర్‌నారాయణన్. ఆయన పక్కన కనిపిస్తున్నది.. ఏఐ సాయంతో సంప్రదాయ కర్ణాటక సంగీతాన్ని అద్భుతంగా పలికించే రోబోటిక్ వయొలినిస్ట్. దాని పేరు హతానీ. తమిళనాడుకు చెందిన రాఘవ సింహన్ నాలుగో ఏట నుంచే చదువుతోపాటు వయొలిన్ వాయించడంలోనూ శిక్షణ పొందారు. చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆయన.. వాయులీన విద్వాంసుడిగానూ పేరొందారు. 200కు పైగా మ్యూజిక్ ఆల్బమ్‌లకు వయొలిన్ సహకారం అందించారు. ప్రపంచవ్యాప్తంగా 2000కు పైగా కచేరీలు ఇచ్చారు! అమెరికాలోని జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జార్జియా టెక్)లో మెషీన్ లెర్నింగ్ అండ్ రోబోటిక్స్‌లో పీహెచ్‌డీ చేసిన రాఘవ సింహన్.. అక్కడే ఆరేళ్లపాటు శ్రమించి ఈ రోబోటిక్ వయొలినిస్ట్‌ను, సింథసైజర్‌ను అభివృద్ధి చేశారు. "టెక్నాలజీ, సంగీతం, రోబోటిక్స్.. ఈ మూడింటినీ మేళవించాలని నేను ఎప్పుడూ అనుకుంటాను. ఎందుకంటే.. కదిలే కంప్యూటర్లు, యంత్రాలంటే నాకు చాలా ఇష్టం" అని చెప్పారాయన. సంగీత రంగంలో ఏఐ వినియోగం ఇప్పటికే ఉన్నా.. అది పాశ్చాత్య సంగీతానికే పరిమితమవుతోందని, సంప్రదాయ సంగీతంతో ఏఐ అనుసంధానం గురించి ఎలాంటి పరిశోధనలూ జరగట్లేదని.. అందుకే తాను ఆ అంశంపై దృష్టి సారించానని వివరించారు.

## 'రాష్ట్ర వ్యాప్తంగా పుష్ప-2ని అడ్డుకుంటాం'... తెలంగాణలో తాజా ఇష్యూ!




**హైదరాబాద్-నవభూమి:** 'పుష్ప-2' సినిమాకు వస్తోన్న రెస్పాన్స్ కి టీమ్, ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీగా ఉన్నారని అంటున్నారు. మరో పక్క.. సంధ్యా థియేటర్ లో జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనపై ఇప్పటికే అల్లు అర్జున్ టీమ్ స్పందించింది. ఈ ఘటన చాలా దురదృష్టకరమని.. ఆ కుటుంబాన్ని కలిసి అవసరమైన సహాయం అందిస్తామని తెలిపింది. మరోపక్క అల్లు అర్జున్ పై వరుస పిటిషన్లు దాఖలవుతున్నాయి. ఇందులో భాగంగా.. సంధ్య థియేటర్ లో జరిగిన ఘటనపై నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ లో పిటిషన్ దాఖలు చేసిన బక్క జడ్సన్.. జరిగిన దారుణానికి అల్లు అర్జున్, పోలీసులు, నిర్మాతలు బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ.. అల్లు అర్జున్ ని అరెస్ట్ చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో తాజాగా పీ.డీ.ఎస్.యూ. ఎంట్రీ ఇచ్చింది. అవును... ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యూ) తాజాగా ఓ కీలక డిమాండ్ తెరపైకి తెచ్చింది. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా అల్లు అర్జున్ బాధ్యతారాహిత్యం వల్ల రేవతి అనే మహిళ చనిపోవడంతో పాటు.. ఆమె కొడుకు చావు బతుకుల్లో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని పేర్కొన్నారు. ఇప్పటికే సినిమా టిక్కెట్ రేట్లను రూ.3 వేలకు వరకూ పెంచి.. పేద, మధ్య తరగతికి చెందిన సినిమా అభిమానుల జేబులు గుల్ల చేశారని అన్నారు. సినిమా వినోదాలను పంచేదిగా ఉండాలి కానీ.. విషాదాలను మిగిల్చే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు. అర్ధరాత్రి సినిమా హీరో తన వ్యక్తిగత స్వలాభం కోసం వస్తే ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎలా ఆహ్వానించారంటూ ప్రశ్నించారు! ఆరుగాలం చెమటోడ్చి రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వని పాలకులు.. పెట్టుబడిదారులు సినిమాలు తీస్తే మాత్రం ప్రత్యేకమైన జీవోలు తెచ్చిమరీ టిక్కెట్ రేట్లు పెంచడానికి అవకాశం ఇస్తున్నారని.. వీరి కపట నీతిని విద్యార్థులు, యువకులు గమనించాలని కోరారు. ఈ సందర్భంగా ఓ కీలక డిమాండ్ ను తెరపైకి తెచ్చారు. ఇది వైరల్ గా మారింది. ఇందులో భాగంగా... "ఈ ఘటనకు కారణమైన జీరో (హీరో కాదు) అల్లు అర్జున్ పై కేసు నమోదు చేసి, వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పుష్ప-2 సినిమా ప్రదర్శనను అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాము" అంటూ కీలక ప్రకటన విడుదల చేశారు.

## బిట్‌కాయిన్ రికార్డు.. లక్ష డాలర్లకు చేరిన క్రిప్టో విలువ



**న్యూయార్క్:-నవభూమి:** బిట్‌కాయిన్(కొత్త రికార్డు సృష్టించింది. ఆ క్రిప్టోకరెన్సీ మార్కెట్ విలువ లక్ష డాలర్లకు చేరుకున్నది. అమెరికా కాబోయే అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత బెట్‌కాయిన్ మార్కెట్ జోరందుకున్నది. ఈ ఏడాది దాని విలువ రెండింతలు అయ్యింది. గడిచిన నాలుగు వారాల్లో ఆ కరెన్సీ విలువ 45 శాతం పెరిగింది. అమెరికా ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ నేతల్లో క్రిప్టో కరెన్సీ అనుకూల వ్యక్తులు కూడా ఉండడం గమనార్హం.
ట్రంప్ సర్కారు క్రిప్టోకరెన్సీలకు స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టిస్తుందని ఆశిస్తున్నారు. ప్రధాన ఆర్థిక వనరుగా బిట్‌కాయిన్ మారబోతున్నట్లు అమెరికాకు చెందిన గెలాక్సీ డిజిటల్ సంస్థ సీఈవో మైక్ నోవోగ్రాజ్ తెలిపారు. టొకెన్లు ఇవ్వడం, పేమెంట్స్ కోసం బిట్‌కాయిన్‌ను వాడే పరిస్థితులు పెరగనున్నాయి. బిట్‌కాయిన్‌ను సృష్టించిన 16 ఏళ్ల తర్వాత.. ప్రధాన కరెన్సీగా చెలామణిలోకి రాబోతున్నట్లు అంచనా వేస్తున్నారు. బిట్‌కాయిన్ విలువ లక్ష డాటర్లు దాటడం మైలురాయి అని, ఫైనాన్స్.. టెక్నాలజీ రంగంలో పెను మార్పు రానున్నట్లు హాంగ్‌కాంగ్ క్రిప్టో విశ్లేషకుడు జస్టిన్ డీఆంథెనా తెలిపారు. రాబోయే పదేళ్లలో బిట్‌కాయిన్ విలువ పది కోట్ల వరకు చేరే అవకాశాలు ఉన్నట్లు కూడా క్రిప్టో నిపుణులు అంచనా వేస్తున్నారు.

## గ్యాస్ట్రిక్ బెలూన్‌తో ఊబకాయానికి చెక్



**న్యూయార్క్-నవభూమి:** ఊబకాయాన్ని తగ్గించేందుకు ఉపయోగపడే కొత్త గ్యాస్ట్రిక్ బెలూన్‌ను అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఐటీ)కి చెందిన పరిశోధకులు రూపొందించారు. సిలికాన్‌తో తయారుచేసిన ఈ బుడగను కడుపులోకి పంపించి, ఆహారం తక్కువ తినేలా చేయవచ్చు. తద్వారా శరీర బరువును అదుపులో ఉంచుకోవచ్చు.
ఈ గ్యాస్ట్రిక్ బెలూన్‌కు సంబంధించిన వివరాలు 'డివైజ్' అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఇప్పటివరకు ఉన్న గ్యాస్ట్రిక్ బెలూన్‌లను ఊబకాయుల కడుపులోకి పంపించి సైన్ నింపుతారు. దీంతో వారి కడుపు నిండుగా అనిపించి ఆహారం తక్కువ తీసుకుంటారు. అయితే, ఒకసారి ఈ బుడగ ఉన్నట్టు శరీరం అలవాటు చేసుకుంటే దీని సమర్థత తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలో ఎంఐటీకి చెందిన ఇంజినీర్లు కొత్త డిజైన్‌తో గ్యాస్ట్రిక్ బెలూన్‌ను అభివృద్ధి చేశారు.

**కడుపు లోపల బెలూన్.. బయట పంప్**

సిలికాన్‌తో చేసిన ఈ బెలూన్‌ను కడుపులోకి పంపించిన తర్వాత ఆహారం తీసుకునే ముందు గాలి ఊదాలి. దీంతో తినే ఆహార పరిమాణం తగ్గుతుంది. తిన్న తర్వాత బెలూన్ నుంచి గాలి తీసేయాలి. ఇలా చేయడం వల్ల మిగతా గ్యాస్ట్రిక్ బెలూన్ల కంటే ఎక్కువగా కాలం ఈ బెలూన్ సమర్థంగా పని చేస్తుందని ఎంఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ జియోవన్ని ట్రావెర్సో తెలిపారు. నోటితో ఆహారం తీసుకోలేని వారికి ఫీడింగ్ ట్యూబ్‌ను కడుపులోకి పంపించినట్టుగానే ఈ గ్యాస్ట్రిక్ బెలూన్‌ను కూడా పంపిస్తారు. దీనికి అనుసంధానంగా బయట చర్మానికి ఒక చిన్న పంప్‌ను ఏర్పాటుచేస్తారు. దీని ద్వారా కడుపు లోపలి బెలూన్‌లోకి అవసరమైనప్పుడు గాలి పంపించొచ్చు లేదా తీసేయొచ్చు. ఈ బుడగను జంతువులపై ప్రయోగాలు జరపగా, అవి తినే ఆహారం 60 శాతం మేర తగ్గిపోయిందని తేలింది. ప్రస్తుత ఊబకాయ చికిత్సలు ఫలించని వారికి ప్రత్యామ్నాయంగా ఈ గ్యాస్ట్రిక్ బెలూన్‌ను వినియోగించవచ్చని పరిశోధకులు చెప్తున్నారు.

# సంధ్య థియేటర్ ఘటన... అల్లు అర్జున్ టీమ్ స్పందన ఇదే!



అల్లు అర్జున్ నటించిన "పుష్ప-2" సినిమా సందడి వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఓ దారుణం జరిగిన సంగతీ తెలిసిందే. ఇందులో భాగంగా... బుధవారం రాత్రి ప్రీమియర్ షోలో భాగంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరగగా.. అది తీవ్ర విషాదం నింపింది. ఈ ఘటనపై అల్లు అర్జున్ టీమ్ స్పందించింది.

అవును.. పుష్ప-2 ప్రీమియర్ షోలో భాగంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ అస్వస్థతకు గురయ్యాడు. అతని పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని తండ్రి చెబుతున్నారు. ఈ సమయంలో అల్లు అర్జున్ టీమ్ స్పందించింది. ఇది చాలా దురదృష్టకరమని తెలిపింది. ఇందులో భాగంగా.. నిన్న రాత్రి సంధ్య థియేటర్ లో జరిగిన ఘటన నిజంగా దురదృష్టకరమని.. ప్రస్తుతం బాలుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని.. తమ బృందం ఆ కుటుంబాన్ని కలిసి, అవసరమైన సహాయాన్ని అందజేస్తాం అని తెలిపింది.

నవచిత్ర





## మీనాక్షి చౌదరి.. సన్నని నడుముతోనే మాయ


మీనాక్షి చౌదరి.. ఇటీవల కాలంలో ఇండస్ట్రీలో బాగా వైరల్ అవుతున్న హీరోయిన్. అమ్మడు సోషల్ మీడియాలో కూడా తన గ్లామర్‌తో సరికొత్త స్టిల్స్ తో ఎంతగానో ఎట్రాక్ట్ చేస్తోంది. ఇక తన తాజా గ్లామర్ ఫోటోషూట్‌తో సోషల్ మీడియాలో సంచలనం సృష్టించారు. ఎర్రటి చీరలో తన అందాల ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్న ఆమె, టాలీవుడ్‌లో నటిగా మాత్రమే కాదు, ఒక ఫ్యాషన్ ఐకాన్‌గా కూడా ఎదిగారు. నాజూకైన చిరునవ్వు, చీరకట్టులో ఒదిగిపోయిన ఆమె నడుము అందంతో ఫాలోవర్స్ మనసులను దోచేస్తోంది. ఈ ఫోటోలు నెటిజన్లను తెగ ఆకర్షిస్తున్నాయి. హర్యానాలో జన్మించిన మీనాక్షి చౌదరి తన కెరీర్‌ను వెబ్ సిరీస్ 'అవుట్ ఆఫ్ లవ్'తో ప్రారంభించారు. బాలీవుడ్‌లో 'అప్‌స్టార్ట్స్'తో అరంగేట్రం చేసిన ఆమె, తరువాత తెలుగు సినీ పరిశ్రమలో అడుగుపెట్టారు. తన తొలి చిత్రం 'ఇచ్చట వాహనములు నిలుపరాదు'లో నటనకు మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె, తరువాత రవితేజ సరసన 'ఖిలాడీ'లో తన నటనతో ప్రేక్షకుల మనసును గెలుచుకున్నారు. ఆ తర్వాత అడివి శేష్‌తో చేసిన 'హిట్ 2' సినిమాతో మీనాక్షి తొలి సక్సెస్ అందుకున్నారు. ఈ చిత్రం ఆమెకు టాలీవుడ్‌లో ఒక మంచి గుర్తింపును తీసుకొచ్చింది. గుంటూరు కారం చిత్రంలో మహేశ్ బాబుతో కలిసి నటించి, ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సినిమా పెద్దగా హిట్ కాకపోయినా, మీనాక్షి గ్లామర్ పరంగా ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం మీనాక్షి చేతిలో అనేక ప్రాజెక్టులు ఉన్నాయి. ఇటీవల విడుదలైన 'లక్కీ భాస్కర్'లో దుల్కర్ సల్మాన్ సరసన నటించి ప్రేక్షకుల మనసును దోచుకున్నారు. సినిమా విడుదలైనప్పటి నుంచి మీనాక్షి పేరు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మీనాక్షి మరోసారి తన నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. నెక్స్ట్ వెంకటేష్‌తో కలిసి నటించిన 'సంక్రాంతి వస్తున్నాం' సినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇక పాన్ ఇండియా మూవీ 'మట్కా'లో వరుణ్ తేజ్ సరసన కనిపించిన విషయం తెలిసిందే. అయితే ఆ సినిమా అంతగా క్లిక్ కాలేదు. ఇక లేటెస్ట్‌గా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలను చూస్తే ఆమె ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌పై ఎంత దృష్టి పెట్టిందో అర్థమవుతుంది.

## అహో ఆషు.. గ్లామర్ సెగలు మామూలుగా లేవు




సోషల్ మీడియా ద్వారా పాపులర్ అయిన తెలుగు భామలలో ప్రస్తుతం అందరికంటే ఎక్కువ హైప్ ఉన్న బ్యూటీ అంటే చాలా మంది ఆషు రెడ్డి పేరు చెబుతారు. ఈ అమ్మడు డబ్ స్మాష్ వీడియోలతో జూనియర్ సమంత అనే ఇమేజ్‌తో సోషల్ మీడియాలో అందరికి చేరువ అయ్యింది. తరువాత బుల్లితెర రియాలిటీ షోలలో కనిపించింది. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్‌గా ఆషు రెడ్డి స్టార్ ఇమేజ్ అందుకుంది.ఆపై తెలుగు బిగ్ బాస్ రియాలిటీ షోలో పాల్గొని ఒక్కసారిగా సెలబ్రిటీ స్టేటస్‌ని అందుకుంది. అలాగే బుల్లితెర రియాలిటీ షోలలో హోస్ట్‌గా అలరించింది. ఈమె సోషల్ మీడియాలో కెరియర్ స్టార్ట్ చేసిన ఆరంభంలో బొద్దుగా ఉండేది. తరువాత వర్క్ అవుట్స్ చేసి స్లిమ్ లుక్‌లోకి మారింది. బిగ్ బాస్ నుంచి బయటకి వచ్చాక ఆషు రెడ్డి జూనియర్ సమంత అనే ఇమేజ్ చట్రం నుంచి పూర్తిగా బయటకొచ్చింది.తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ని క్రియేట్ చేసుకోవడం మొదలు పెట్టింది. ఈ అమ్మడు ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా గ్లామర్ ఫోటోలని షేర్ చేస్తూ ఉంటుంది. ఆషు రెడ్డి అదిరిపోయే ఈ గ్లామర్ ఫోటోలు ఈ మధ్య సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. దీనికి కారణం ఆమె గ్లామర్ ఫీస్ట్ అని చెప్పాలి. డిఫరెంట్ మోడరన్ అవుట్ ఫిట్‌లతో రెగ్యులర్‌గా ఫోటోషూట్ లని ఇన్‌స్టాలో షేర్ చేస్తోంది.ఇవి యూత్‌ని భాగా ఎట్రాక్ట్ చేస్తున్నాయి. తెలుగమ్మాయిలు ఈ మధ్యకాలంలో ఫోటోషూట్ లలో గ్లామర్ డోస్ పెంచారు. అయితే అందరికంటే దీటుగా, ఘాటుగా ఆషు రెడ్డి గ్లామర్ ఫోటోలు ఉండటంతో సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంటుంది. ఈ ఫోటోలు విజువల్ ఫీస్ట్ గా ఉంటున్నయనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.తాజాగా ఈ అమ్మడు బ్లాక్ కలర్ స్కర్ట్‌తో అదిరిపోయే రేంజ్ లో గ్లామర్ షో చేస్తూ షేర్ చేసిన ఫోటోలు నెట్టింట షేక్ అవుతున్నాయి. ఈ ఫోటోలలో స్టార్ హీరోయిన్స్ కి పోటీ ఇచ్చే రేంజ్‌లో ఆషు రెడ్డి లుక్స్ ఉన్నాయనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఆషు రెడ్డి ఫాలోవర్స్ అయితే అదిరిపోయే కామెంట్స్‌తో ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## ఎప్పటికీ ప్రేమిస్తాను అంటూ.. సమంత ఎమోషనల్ పోస్ట్




సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సమంత, తాజాగా చేసిన ఇన్‌స్టా పోస్ట్‌లు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూనే ఉన్నాయి. అందులోనూ నాగచైతన్య వివాహం సమయంలో ఆమె సోషల్ మీడియాలో ఎలా స్పందించినా కూడా హాట్ టాపిక్ గా మారుతున్నాయి. ఇక లేటెస్ట్ గా ఆమె మరో ఆసక్తికరమైన పోస్ట్ చేయడం కూడా ట్రెండ్ అవుతోంది. ఇటీవల తన వదిన నికోల్ జోసఫ్ పెట్టిన పోస్ట్‌ను సమంత షేర్ చేశారు. "ప్రపంచంలో మంచి వదినలు కూడా ఉంటారు. మా వదినను ఎప్పటికీ ప్రేమిస్తాను" అనే నికోల్ మాటల్ని షేర్ చేసిన సమంత "లవ్ యూ" అంటూ స్పందించారు. ఈ ఏడాది సెప్టెంబరులో జరిగిన సోదరుడు డేవిడ్ వివాహ వేడుకలో సమంత పాల్గొని ఎంతో సంతోషంగా కనిపించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో స్మైలీ ఫొటోలతోపాటు, స్ఫూర్తిమంతమైన పోస్టులు షేర్ చేయడం సమంతకు కొత్తేం కాదు. తాజాగా, "సిటడెల్: హనీ బన్నీ" టీమ్‌తో పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. "ఇంత గొప్ప టీమ్‌తో కలిసి పనిచేయడం నిజంగా గొప్ప గౌరవం," అంటూ రాజ్ అండ్ డీకేతో పని చేయడం తనకు ప్రేరణనిచ్చిందని తెలిపారు. ఈ సిరీస్ ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారం అవుతోంది. అలాగే సమంత మరో ఆసక్తికరమైన వీడియోను షేర్ చేశారు. అబ్బాయి, అమ్మాయి మధ్య జరిగిన కుస్తీ పోటీలో అబ్బాయిని ఓడించిన అమ్మాయి వీడియోను షేర్ చేస్తూ "ఈ అమ్మాయిలాగా పోరాడండి" అనే క్యాప్షన్ ఇచ్చారు. ఈ వీడియో అభిమానుల మధ్య వైరల్ అవుతూ చర్చనీయాంశంగా మారింది. ప్రత్యేకంగా సమంత పోరాటభావం, ఆత్మవిశ్వాసం గురించి అభిమానులు ప్రశంసిస్తున్నారు. సమంత తన తండ్రిని కోల్పోయిన బాధలో ఉన్నప్పటికీ, ఆ సందర్భంలో తండ్రి చెప్పిన ప్రేరణాత్మక మాటలు తన జీవితంపై ఎంతో ప్రభావం చూపాయని చెప్పిన సమంత, నటిగా రాణించిన తర్వాత తల్లిదండ్రులు తనపై గర్వించారని గుర్తుచేశారు. ఈ విషాదం మధ్య తన ప్రాజెక్టులతో ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం సమంత వెబ్‌సిరీస్‌లు, సినిమాలతో బిజీగా ఉన్నారు. "సిటడెల్: హనీ బన్నీ" రిలీజ్ కాగా, "మా ఇంటి బంగారం" సినిమా కోసం సిద్ధమవుతున్నారు. అలాగే, "రక్త్ బ్రహ్మాండ" అనే మరో వెబ్‌సిరీస్‌పై కూడా ఆమె పని చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు సమంత కెరీర్‌కు మరింత బూస్ట్ ఇవ్వనున్నాయి.

## పుష్ప-2 బాస్ డైలాగ్ మార్చేశారు..!



అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 రిలీజైంది. నిన్న రాత్రి నుంచే స్పెషల్ ప్రీమియర్స్ వేయగా నేడు ఉదయం నుంచి వరల్డ్ వైడ్ గా గ్రాండ్ రిలీజైంది. ఐతే ఈ సినిమా అలా ప్రీమియర్ షోలు పడ్డాయో లేదో అందులో సీన్స్, డైలాగ్స్ ఇలా అన్నిటి గురించి ప్రత్యేక చర్చ జరుగుతుంది. ముఖ్యంగా ఎవడ్రా బాస్ అంటూ చెప్పే ఒక డైలాగ్ మీద ఒక ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది. పుష్ప రాజ్ ఎర్రచందనం డీల్ కోసం ఒక పెద్ద మనిషి దగ్గరకు వెళ్తాడు. అతనితో మాట్లాడే టైం లో పుష్ప రాజ్ బాస్ డైలాగ్ కొడతాడు.అసలు సినిమాలో డైలాగ్ ఏంటంటే ఎవడ్రా బాస్.. ఎవడికి రా బాస్.. మామూలుగా చూస్తే నీకు బాస్ కనిపిస్తాడు. ఇలా తన కిందకు చూస్తేనే నీ బాస్ లకి బాస్ అనేస్తాడు.. నేనే రా నీ బాస్ అని చెబుతాడు. కానీ ఈ డైలాగ్ ని సోషల్ మీడియాలో వేరేలా చెబుతున్నారు. ఆ డైలాగ్ ని మార్చి ఎవడ్రా బాస్ ఎవడికి రా బాస్, ఆడికి, ఆడి కొడుక్కి, ఆడి తమ్ముడికి నేనే రా బాస్ అని సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. సినిమాలో అసలు డైలాగ్ అది కాకపోయినా మెగా వర్సెస్ అల్లు ఫైట్ ని మరింత పెంచేందుకు డైలాగ్ ని మార్చి ఇలా ట్విట్టర్ లో పెడుతున్నారు. సినిమా చూడని మెగా ఫ్యాన్స్ ఆ డైలాగ్ నిజమేనేమో అనుకుని అల్లు ఫ్యాన్స్ మీద సోషల్ మీడియాలో ఎటాక్ చేస్తున్నారు. పుష్ప రాజ్ క్యారెక్టర్ పరంగానే అతనికి ఎవరు బాస్ లేరు అన్నట్టుగానే ఆ డైలాగ్ ఉంది. అంతేకాదు బాస్ కొడుకు, తమ్ముడు అని లేదు. ఇది కావాలని మార్చి సోషల్ మీడియాలో పెడుతున్నారు.ఇక పుష్ప 2 సినిమాకు అన్ని చోట్ల సూపర్ హిట్ టాక్ వచ్చింది. సినిమా లో అల్లు అర్జున్ నట విశ్వరూపం చూపించాడు. జాతర సీన్ తో పాటు ప్రీ క్లైమాక్స్ ఫైట్ లో కూడా అల్లు అర్జున్ నటన యాక్షన్ గూస్ బంప్స్ తెప్పించేస్తాయి. మొత్తానికి సుకుమార్, అల్లు అర్జున్ 3 ఏళ్ల కష్టానికి తగిన ఫలితం వచ్చిందని చెప్పొచ్చు. పుష్ప 2 తో పాటు పుష్ప 3 అని కూడా చెప్పి ఆడియన్స్ కు షాక్ ఇచ్చాడు సుకుమార్.

## అడిలైడ్ టెస్ట్‌లో యశ్వసీతో ఓపెనింగ్ చేసేదెవరు..?



**న్యూఢిల్లీ-నవభూమి:** బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో శుక్రవారం నుంచి రెండో టెస్ట్ జరుగనున్నది. టెస్ట్‌కు ముందు భారత కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ ఆర్డర్‌పై కీలక వివరాలను వెల్లడించారు. మిడిలార్డర్‌లో తాను బ్యాటింగ్‌కు వస్తానని చెప్పాడు. పింక్ బాల్ టెస్ట్‌లో యశస్వీ జైస్వాల్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడని ప్రకటించాడు. పెర్త్ టెస్ట్‌లో రోహిత్ శర్మ దూరమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జైస్వాల్-రాహుల్ జోడీ చెలరేగిన విషయం తెలిసిందే. రోహిత్ ఎంట్రీ తర్వాత మళ్లీ ఓపెనింగ్ ఎవరు చేస్తారనే చర్చ సాగింది. అడిలైడ్ వేదికగా భారత్-ఆస్ట్రేలియా మధ్య డే-నైట్ జరుగనున్నది. ఇప్పటికు ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 1-0తో ఆధిక్యంలో ఉన్నది. మ్యాచ్‌కు ముందు విలేకరుల సమావేశంలో రోహిత్ శర్మ మాట్లాడుతూ కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ని ప్రారంభిస్తాడని.. తాను మిడిలార్డర్‌లో వస్తానని చెప్పాడు.ఆస్ట్రేలియా ప్రైమ్‌మినిస్టర్స్ ఎలెవన్‌తో జరిగిన మ్యాచ్‌లో రాహుల్-యశస్వీ ఇన్నింగ్స్‌ను ప్రారంభించగా.. రోహిత్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. డే-నైట్ టెస్టులో ఏ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడో చూడాల్సిందే. పెర్త్ టెస్ట్‌లో రాహుల్, జైస్వాల్ భారత్‌కు శుభారంభం అందించారు. తొలి టెస్ట్ రెండో ఇన్నింగ్‌లో 200పైగా పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. రాహుల్ 77 పరుగులు చేశాడు. ప్రైమ్‌మినిస్టర్స్ ఎలెవన్‌తో జరిగిన ప్రాక్టీస్ టెస్ట్‌లో యశస్వి, రాహుల్ ఇన్నింగ్స్ ప్రారంభించి అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. మిడిలార్డర్‌లో రోహిత్ బ్యాటింగ్‌కు రావాలని రవిశాస్త్రితో సహా పలువురు మాజీ ఆటగాళ్లు సూచించిన విషయం తెలిసిందే. టెస్ట్ సిరీస్‌లో విజయం కోరుకుంటున్నామని.. ఇద్దరు బ్యాటర్లు టాప్ ఆర్డర్‌లో తొలి టెస్ట్‌లో అద్భుతంగా రాణించాడని హిట్ మ్యాన్ ప్రశంసించాడు.


## మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తా.. త్యాగం చేసిన రోహిత్ శర్మ



**అడిలైడ్-నవభూమి:** రోహిత్ శర్మ తన బ్యాటింగ్ పొజిషన్‌ను మార్చేశాడు. అడిలైడ్‌లో ఆస్ట్రేలియా తో జరిగే రెండో టెస్టులో.. కేఎల్ రాహుల్ ఓపెనింగ్‌లో ఆడనున్నట్లు తెలిపాడు. పెర్త్ టెస్టులో ఓపెనింగ్‌లో ఆడిన రాహుల్.. 26, 77 రన్స్ స్కోర్ చేశాడు. సెకండ్ ఇన్నింగ్స్‌లో జైస్వాల్‌తో కలిసి 201 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆ టెస్టులో ఇండియా 295 రన్స్ తేడాతో నెగ్గిన విషయం తెలిసిందే. పెర్త్ టెస్టుకు రోహిత్ శర్మ గైర్హాజరు కావడంతో.. జైస్వాల్‌తో కలిసి రాహుల్ ఇన్నింగ్స్ ఓపెన్ చేశాడు. ఇవాళ మీడియాతో మాట్లాడిన కెప్టెన్ రోహిత్ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చాడు. కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను ఓపెన్ చేస్తాడని, మిడిల్ ఆర్డర్‌లో తాను ఆడనున్నట్లు చెప్పాడు. ఆ పొజిషన్‌లో ఆడడం తనకు ఈజీ కాదు అని, కానీ జట్టు మంచి కోసం తన పొజిషన్‌ను త్యాగం చేయాల్సి వస్తుందని రోహిత్ తెలిపాడు. కుమారుడు పుట్టడంతో.. రోహిత్ శర్మ తొలి టెస్టుకు దూరం అయ్యాడు. ఆ బ్రేక్ నుంచి వచ్చిన అతను రేపటి నుంచి జరిగే టెస్టులో ఆడనున్నాడు.

నవక్రీడ

## రేపటి నుంచి రెండో టెస్టు.. ఆసీస్ జట్టులోకి బోలాండ్



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్‌తో అడిలైడ్‌లో శుక్రవారం నుంచి జరగనున్న రెండో టెస్టుకు ఆస్ట్రేలియా తుది జట్టును ప్రకటించింది. స్పీడ్ బౌలర్ స్కాట్ బోలాండ్‌కు స్థానం కల్పించారు. 18 నెలల బ్రేక్ తర్వాత అతను మళ్లీ జాతీయ జట్టుకు ఆడనున్నట్లు కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ తెలిపాడు. అడిలైడ్‌లో డే అండ్ నైట్ టెస్టు కావడంతో.. బోలాండ్‌కు అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది. తొలి టెస్టులో గాయపడ్డ జోష్ హేజిల్‌వుడ్ స్థానంలో అతన్ని తీసుకున్నారు. ఆల్‌రౌండర్ మార్ష్‌కు వెన్ను నొప్పి ఉన్నా.. అతన్ని రెండో టెస్టుకు కొనసాగిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం మనూకా ఓవల్‌లో ప్రైమ్‌మినిస్టర్ లెవన్‌తో జరిగిన మ్యాచ్‌లో బోలాండ్ మెరుగ్గా బౌలింగ్ చేశాడు. వికెట్ తీసుకోకున్నా.. బ్యాటర్‌ను కట్టడి చేయగలిగాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా రెండు జట్ల మధ్య అయిదు టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో 295 రన్స్ తేడాతో ఇండియా నెగ్గింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**